Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
10-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 365

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## ప్రధాని మోడీ అబద్దాల ప్రచారం ఆపాలి

**ముంబైలో విలేకరుల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్**

**'గ్యారంటీల'పై ప్రధాని సహా ఆ పార్టీ నేతలు చెప్పేవన్నీ అబద్ధాలేనని మండిపాటు**

**మహారాష్ట్ర ప్రజలకు నిజాలు చెప్పేందుకే తాను వచ్చినట్లు వెల్లడి**

ముంబై,(క్రైమ్ మిర్రర్): మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఆయన అబద్దాలు మాననంత వరకు నిజాలు చెబుతూనే ఉంటామని అన్నారు. తెలంగాణలో ఇచ్చిన అన్ని హామీలు నేరవేరుస్తున్నామని.. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని మోడీ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. విభజన రాజకీయాలతో ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంల మీటింగ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ప్రభుత్వంపై

2లో

# 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ



**దేశమంతా ఒక్కటిగా ఉండడం ఇష్టం లేని కాంగ్రెస్**

**ఎటిఎంలుగా మారిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు**

**మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు**

ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడు తోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటిగా ఉండడం వారికి ఇష్టం లేదన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ఎటిఎంలుగా మార్చు కుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు.

ముంబై(క్రైమ్ మిర్రర్): ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడు తోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటిగా ఉండడం వారికి ఇష్టం లేదన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ఎటిఎంలుగా మార్చు కుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు.

- మిగతా 2వ పేజీలో

## పాలన అంటే ఆషామాషీ కాదు

**వాన్ని లోపలేద్దా..వీన్ని లోపలేద్దాం అంటే కుదరదు**

**మళ్లీ వందశాతం అదికారంలోకి రావడం ఖాయం**

**11 నెలల కాంగ్రెస్ పాలనతో ఏం కోల్పోయామో ప్రజలు గుర్తించారు**

**పాలకుర్తి నియోజకవర్గ నేతలతో సిఎం కెసిఆర్ మాటామంతీ**



గజ్వేల్,(క్రైమ్ మిర్రర్): ఈ పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయారో తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చిందని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. మళ్లీ భారాస అధికారంలోకి వస్తుందని, రావాలని కూడా ప్రజలు చెబుతున్నారని తెలిపారు.

2లో



## కుల గణనపై మీ వైఖరేంటి

**మీరు దేశంలో దీనిని చేపడతారా లేదా**

**ఎంపి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం సవాల్**

## పోలీస్ వ్యవస్థను బెదిరిస్తున్న జగన్

**సోషల్ మీడియా పోస్టులకు సమర్థన**

**మండిపడ్డ డిప్యూటి సిఎం పవన్**

2లో

## ఇక భవిష్యత్ అంతా పర్యాటకానిదే

**ప్రముఖ పాత్ర పోషించనున్న సీ ప్లేన్ పర్యాటకం**

**విజయవాడలో సీప్లేన్ పర్యాటకం ప్రారంభం**

**సీ ప్లేన్‌లో మంత్రులతో కలసి శ్రీశైలం చేరిక**

**టిటిడి తరహాలో శ్రీశైలం అభివృద్ధికి ప్రకటన**

**ఎపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి**



విజయవాడ/శ్రీశైలం,(క్రైమ్ మిర్రర్): భవిష్యత్ అంతా పర్యాటకానిదేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భవిష్యత్‌లో ఏ ఇజం ఉండదు.. టూరిజం ఒక్కటే ఉంటుందని పేర్కొన్నారు.

- మిగతా 9వ పేజీలో

## రేవంత్ తాటాకు చప్పళ్లకు ఎవరూ బెదరరు

**కేటీఆర్ అరెస్టు చేయిస్తా అని లీకులు ఇస్తుండు**

**ప్రశ్నించే గొంతుపై దాడి చేయాలని కుట్రలు**

**నర్సాపూర్ విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు**

మెదక్, (క్రైమ్ మిర్రర్): రేవంత్ తాటాకు చప్పుళ్లకు ఇక్కడ ఎవరూ భయపడేవారు లేరని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కావాలనే కొందరితో కేటీఆర్‌ను అరెస్టు చేయిస్తున్నానని లీకేజీలు పంపుతున్నారని ఆయన ఆరోపించారు. మీ అన్యాయాలను ప్రశ్నిస్తూ.. మోసాలను ఎండగడుతున్న కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నావ్ అంటే..



2లో

## కౌశిక్‌రెడ్డిపై సర్కారు దాడి

**ఆందోళనను అడ్డుకున్న పోలీసులు**

**చర్మం వడిపెడుతూ.. పిడిగుద్దులు**

**సొమ్మసిల్లి పడిపోయిన ఎమ్మెల్యే**

**నా హత్యకు రేవంత్ కుట్ర: కౌశిక్‌రెడ్డి**

**దాడిలో గాయపడ్డ బాధితుల ఆవేదన**

**దాడిని ఖండించిన బీఆర్ఎస్ నేతలు**

2లో



# ప్రధాని మోడీ అబద్దాల ప్రచారం ఆపాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోడీ అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తామని స్పష్టం చేశారు. రైతులకు హామీ ఇచ్చిన మేరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని తెలిపారు. రైతులపై ప్రధాని మోడీ వేసిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాక ఆయన పోస్ట్ డిలీట్ చేశారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. రైతులకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.. సామాజిక న్యాయం కోసం రాష్ట్రంలో కులగణన చేపట్టామని పేర్కొన్నారు. హామీల వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. దేశంలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో నమోదు అవుతున్నాయని మహాయతి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అంటే శివాజీ మహారాజ్ గుర్తకు వస్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమిని గెలిపించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని మోదీ అన్నారు. మహారాష్ట్ర భాజపా నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్దాలు చెబుతున్నారు. ఆయన అబద్దాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం. మహారాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చా. ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టాం. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లాయి. ఇక్కడి ప్రజలను మోసం చేసిన భాజపాను ఎన్నికల్లో ఓడించాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# పోలీస్ వ్యవస్థను బెదరిస్తున్న జగన్

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి,(క్రైమ్ మిర్రర్): పోలీసులను మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి బెదిరిస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, వారి కుటుంబసభ్యులపై సోషల్ మీడియాలో వికృత పోస్టులు పెడుతున్న వారిని ఆయన సమర్థిస్తున్నారని ధ్వజమెత్తారు. అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులను పోలీసులు అరెస్టు చేస్తే వారిపై ప్రతీకారం తీర్చుకుంటామనేలా జగన్ మాటలు ఉన్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన కార్పరేషన్ ఛైర్మన్లతో నిర్వహించిన సమావేశంలో ఫ్యాన్ పార్టీ అధినేతపై పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ' ఏపీ పోలీస్ వ్యవస్థను మాజీ సీఎం జగన్ బెదిరిస్తున్నారు. గత ముఖ్యమంత్రి ఇటీవల మీడియా సమావేశంలో పోలీసులను బెదిరిస్తున్న తీరును మనమంతా చూశాం. తమను అరెస్టులు చేస్తే సప్త సముద్రాలు దాటి వచ్చి పగ తీర్చుకుంటామన్నట్లు మాట్లాడుతున్నారు. ఇది కచ్చితంగా పోలీస్ వ్యవస్థను బెదిరించడమే. సోషల్ మీడియాలోనైనా, మీడియా ముఖంగానైనా పద్ధతిగా మాట్లాడటం నేర్చుకోవాలి. మీరు( జనసేన కార్పరేషన్ ఛైర్మన్లు) మాత్రం ఇష్టానుసారం సబ్జెక్టు లేకుండా వారిలా మాట్లాడొద్దు. ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలి. ఎక్కడా మాట మీరకుండా ముందుకు వెళ్లండి. వైసీపీ నేతలు పాలసీలపై మాట్లాడరు, కేవలం వివాదాలే కావాలి. మీరు మాత్రం పాలసీల మీద, పాలసీలపైనే చర్చలు చేయండి. అంతేగాని తప్పుడు వ్యాఖ్యలు చేయె?ద్దు. ముఖ్యంగా ఇళ్లల్లో ఉన్న మహిళలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయె?ద్దు. సబ్జెక్టుపై చాలా బలంగా మాట్లాడండి. ఏ సమస్య ఉన్నా నా పేషీ దృష్టికి తీసుకురండి. ఆ సమస్య పరిష్కారం అయ్యేలా తప్పనిసరిగా కృషి చేద్దాం. వైసీపీ నేతల్లా నీచంగా మాట్లాడాల్సిన అవసరం మనకు లేదు. ప్రతి ఒక్కరూ హుందాగా వ్యవహరించండి. తప్పు చేసిన వారిని నాయకుడే సమర్థిస్తుంటే నేతలు, కార్యకర్తలు అలా కాక ఇంకెలా తయారవుతారు. నాయకుడు అనే వాడు తప్పు చేసింది తమ వారే అయినా శిక్షించాలి. అలా కాకుండా వారే ప్రోత్సహిస్తే అంతకు మించిన దారుణం మరొకటి ఉండదు' అని అన్నారు.

## రేవంత్ తాటాకు చప్పళ్లకు ఎవరూ బెదరరు

అది రాష్ట్ర ప్రజల మీద దాడి చేయడమే అని రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. కేటీఆర్‌ను అరెస్టు చేయిస్తా అని లీకులు రాయిస్తున్నారు. కేటీఆర్ ఏం చేసిండు.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిండు.. రాష్ట్ర గౌరవం, ప్రతిష్టను పెంచిండు... ముంబై, ఢిల్లీ, బెంగళూరును కాదని హైదరాబాద్‌కు పెట్టుబడులు తెచ్చిండు. ఐటీలో తెలంగాణను నంబర్ వన్‌గా చేసిండు. నువ్వేమో డైవర్షన్ కోసం కేసులు పెడుతా..? అరెస్టులు చేయిస్తా..? అని లీకులు ఇస్తున్నవ్. నీ లీకులకు, తాటాకు చప్పుళ్లకు ఎవడు భయపడడు. ఇవాళ కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నావ్ అంటే అది ప్రశ్నించే గొంతు మీద కుట్ర. ప్రశ్నించే గొంతు మీద దాడి. కేటీఆర్ నీ ప్రభుత్వాన్ని బట్టలు విప్పిండు. మీ అన్యాయాలను ప్రశ్నించిండు.

# కుల గణనపై మీ వైఖరేంటి

(మొదటి పేజీ తరువాయి)



హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్): కులగణనపై మీ అభిప్రాయం ఏమిటో స్పష్టంగా చెప్పాలని కాంగ్రెస్ పార్టీ బిజెపిని డిమాండ్ చేసింది. బిసిల పట్ల మీ వైఖరేంటో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కుల గణనకు బీజేపీ అనుకూలమా కాదా అన్నది ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశవ్యాప్తంగా సర్వే చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తారా లేదా అని నిలదీశారు. తెలంగాణలో కులగణన సర్వేపై లక్ష్మణ్ అభిప్రాయం చెప్పాలని ప్రశ్నించారు. శనివారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల కోసం కులగణన జరుపుతున్నామని బీజేపీ నేతలు అంటున్నారని అన్నారు. సర్వేను అడ్డుకోవాలని చూస్తే లక్ష్మణ్ ద్రోహిగా మిగిలిపోతారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలా వద్దా అని నిలదీశారు. బీజేపీ ఎన్నికల్లో పూర్తిగా మతం రంగును పూసిందని ఆరోపించారు. లక్ష్మణ్ మీద గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ గౌరవాన్ని పోగొట్టుకున్నారని అన్నారు. బలహీన వర్గాలను అవమానించే విధంగా లక్ష్మణ్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు బీజేపీ వ్యతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 'బీజేపీ నేతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాజస్థాన్‌లో రిజర్వేషన్ అమలు చేస్తుంటే హేమంత్ సొరేన్‌ను అరెస్ట్ చేశారు. వీపీ సింగ్ రిజర్వేషన్లు తెస్తే కమండలం పేరు మీద పదవి నుంచి తప్పించారు. బలహీన వర్గాలకు చెందిన మోదీ బీసీల కోసం పదేళ్లలో ఏమైనా చేశారా చెప్పాలి. తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి బీసీ అధ్యక్షుడిని తీసేశారు. సివిల్ సొసైటీలో అందరి అభిప్రాయం తీసుకుని కులగణన చేస్తున్నాం. కులగణనకు అడ్డం పడటానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తుంది. ప్రభుత్వం ఏ డాక్యుమెంట్ అడగట్లేదు. సమాచారాన్ని ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుంది. బీఆర్ఎస్ సర్వే చేపట్టలేకపోయింది. మేము చేస్తున్నాం సహకరించండి. మూసీ పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రక్షాళన చేస్తున్నారు. మీరు చేయలేని ప్రక్షాళన మేము చేస్తున్నాం సహకరించాలి.. వీలయితే సపోర్ట్ చేయాలి' అని మంత్రి పొన్నం ప్రబాకర్ అన్నారు. 'మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ అన్నట్లు కులగొట్టిన ప్రాంతాలకు వస్తాం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు, వారిచ్చిన గ్యారంటీలు ఏమయ్యాయి. ముందుగా చెప్పాలి. కిషన్ రెడ్డి ఏవిధంగా హైదరాబాద్‌కు ఉపయోగపడుతున్నారో టవర్ సర్కిల్ దగ్గర చర్చకు సిద్ధమా అంటే సప్పుడు చేయలేదు. జైలు కట్టినం కేసీఆర్ కుటుంబం అంతా జైలుకే అని బండి సంజయ్ అన్నారు. కేటీఆర్‌ని పామ్‌హౌస్ కేసులో ఎందుకు అరెస్ట్ చేయట్లేదని బండి సంజయ్ అంటున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని మేము అరెస్ట్ చేయం. కేటీఆర్ , కేసీఆర్, హరీష్ రావులను అరెస్ట్ చేస్తామని మేము అనలేదు. పదేళ్లు అధికారంలో ఉండి ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ పట్టింది మీరు కాదా. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాబోయే పార్లమెంట్ సెషన్‌లో ఢిల్లీకి వెళ్లి కొట్లాడతాం. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండక పోతే మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

# 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ



(మొదటి పేజీ తరువాయి)

మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతికూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుం దన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ(ఓ÷ఎం) అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యాంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్‌ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. తాము అధికారం లోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. 288 శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం పార్టీ 'షాహీ పరివార్'కు ఎటిఎంగా మారుతుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఆరోపించారు. ఈ నెల 20 నాటి

మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అకోలాలో ఒక ప్రచారం ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, రాష్టాన్ని కాంగ్రెస్ ఎటిఎం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అంత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎంత అవినీతిమయంగా ఉంటుందో ఎవరైనా ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. 'కాంగ్రెస్ ఎక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆ రాష్ట్రం పార్టీ షాహి పరివార్‌కు ఎటిఎంగా మారిపోతుంది. మహారాష్ట్ర ఎన్నికల కోసం కర్నాటకలోని మద్యం వ్యాపారుల నుంచి రూ. 700 కోట్లు బలవంతంగా వసూలు చేశారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆ షాహీ పరివార్ ఎటిఎంలుగా మారాయని మోడీ ఆరోపించారు. మహాయుతి మహిళల భద్రత, ఉద్యోగావకాశాలు, లడ్కీ బహిన్ యోజన విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, కాంగ్రెస్, శివసేన (యుబిటి), శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) 'అవినీతి పత్రం'తో వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 'ఎంవిఎ అంటే అవినీతి, టోకెన్ డబ్బు, బదలీ నియామక వ్యాపారం అనేదని మొత్తం దేశానికి తెలుసు' అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌ను ప్రధాని మరింతగా తూర్పారపడుతూ, పార్టీ షాహీ పరివార్ ఎన్నడైనా బాబాసాహెబ్ అంబేద్కర్ 'పంచ్‌తీర్థ్'ను సందర్శించారా అని తాను సవాల్ చేస్తున్నానని చెప్పారు.

# కౌశిక్‌రెడ్డిపై సర్కారు దాడి

(మొదటి పేజీ తరువాయి)

కరీంనగర్, హుజూరాబాద్: దళితుల కోసం ధర్నాకు దిగిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసులు దాడికి దిగారు. లాఠీలు పట్టుకోకుండా చర్మం వడిపెడుతూ, పక్కటెముకలపై పిడిగుద్దులు గుద్దారు. దీంతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. దళితులే ముందుండి పోలీసు వాహనంలో హుజూరాబాద్ ఏరియా దవాఖానకు తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. అనంతరం కరీంనగర్ అపోలో రీచ్‌కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. రెండో విడత దళితబంధు కోసం రోడ్డెక్కిన దళితులపైనా, వారికి మద్దతుగా నిలిచిన ఎమ్మెల్యేపైనా పోలీసులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దొరికిన వారిని దొరికినట్టు తాడుతో లాగుతూ కింద పడేస్తూ కాళ్లతో తన్నడం, చేతులు పట్టి కింద పడేలా విసిరేయడం వంటి చర్యలకు పాల్పడ్డారు. ఈ సంధ్భంగా ఒక మహిళ సహా నలుగురు గాయపడ్డారు. దాదాపు రెండు గంటలపాటు హుజూరాబాద్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. పోలీసులతో తనను హత్య చేయించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. పోలీసుల దాడిలో గాయపడిన దళితులను మాజీ మంత్రి గంగుల కమలాకర్ పరామర్శించారు. రెండో విడుత దళితబంధు కోసం హుజూరాబాద్ నియోజకవర్గంలోని దళితులు పది నెలలుగా ప్రభుత్వ పెద్దల వద్దకు వెళ్లి అనేక విజ్ఞప్తులు చేశారు. ప్రభుత్వంలో కదలిక లేకపోవడంతో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సహాయాన్ని కోరారు. దళితులకు అండగా ఉంటానని చెప్పిన కౌశిక్‌రెడ్డి.. దళితబంధు రెండో విడుత దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వానికి విన్నవిస్తానని చెప్పారు. దరఖాస్తులు ఇచ్చేందుకు శనివారం మూడు వేలకుపైగా దళితులు హుజూరాబాద్‌లోని ఎమ్మెల్యే ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా కొందరు దళితుల విజ్ఞప్తి మేరకు స్థానిక చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు ఎమ్మెల్యే బయలుదేరగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా, అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన ఎమ్మెల్యే దళితులతో కలిసి అక్కడే ధర్నాకు దిగారు. పోలీసులు అడ్డుకుని ఎమ్మెల్యేను అక్కడి నుంచి తరలించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా దళితులు తీవ్రంగా ప్రతిఘటించారు. పోలీసులు, దళితుల మధ్య తీవ్రస్థాయిలో తోపులాట జరిగింది.



ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చుట్టూ పెద్ద సంఖ్యలో మోహరించిన పోలీసులు అదుపులోకి తీసుకునే క్రమంలో అమానుషంగా ప్రవర్తించారు. ఒక ఎమ్మెల్యే అని చూడకుండా చర్మం వడిపెడుతూ.. చేతులు పైకి లేపి పక్కటెముకలపై పిడిగుద్దులు గుద్దుతూ పోలీసు వాహనం వైపు లాక్కెళ్లారు. పోలీసుల చర్యను ఎమ్మెల్యే ప్రతిఘటించడంతో ఆయన చేతులు వడి పెట్టి దౌర్జన్యంగా ప్రవర్తించారు. పక్కటెముకలపై పిడిగుద్దుల గుద్దడంతో ఎమ్మెల్యేకు ఊపిరాడని పరిస్థితి ఏర్పడింది. గమనించిన దళితులు పోలీసులను అడ్డుకోగా, వారిపైనా దౌర్జన్యానికి దిగారు. దళితులను చెదరగొట్టిన పోలీసులు ఎమ్మెల్యేను నేరుగా స్థానిక ఏరియా దవాఖానకు తరలించారు. అక్కడికి చేరుకున్న దళితులు చిరిగిపోయిన ఆయన చొక్కాను విప్పి సపర్యలు చేశారు. అనంతరం వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. అంతలో అక్కడికి చేరుకున్న మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనను దగ్గరుండి కరీంనగర్‌లోని అపోలో రీచ్ దవాఖానకు తరలించారు. అక్కడ పరీక్షల అనంతరం వైద్యుల సూచనల వీణవంకలోని ఎమ్మెల్యే స్వగృహానికి తరలించారు. ఆయన వెంట మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ఉన్నారు.

# పాలన అంటే ఆషామాషీ కాదు

పాలకుర్తి నియోజకవర్గ భారాస నేతలతో కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారాస నేతలు హైరానా పడాల్సిన అవసరం లేదన్నారు. సమాజాన్ని నిలబెట్టి, నిర్మాణం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం.. కూలగొడతామని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతోందని మండిపడ్డారు. ప్రజలు బాధ్యత ఇస్తే.. అంతే బరువుతో సేవ చేయాలన్నారు. గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకంటే 90 శాతం ఎక్కువే చేశామని కేసీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం మనదే అని తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్ రావు వెంట పలువురు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని అన్నారు. చాలా గ్యాప్ తరువాత పార్టీ కార్యకర్తలతో మాట్లాడిన గులాబీ దళపతి కేసీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి తనదైన శైలిలో కామెంట్స్ చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు పూర్తయ్యిందని.. ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని గులాబీ బాస్ కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు హైరానా కావాల్సిన అవసరం లేదన్నారు. పార్టీపై ప్రజలు చాలా విశ్వాసంతో ఉన్నారన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. పాలన అంటే ఒట్టి మాటలతో నడిచేది కాదన్నారు. అధికారంలోకి రాగానే వాణ్ణి లోపల వేయాలి.. వీన్ని లోపల వేయాలని బీఆర్ఎస్ చూడదన్నారు. 'ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలి. సమసమాజ నిర్మాణం చేయాలి. పది మందికి లాభం చేయాలి. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎలా మాట్లాడుతున్నారో.. ఏం చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై కేసీఆర్ మండిపడ్డారు. అది చేస్తాం.. ఇది చేస్తామని పిచ్చి మాటలు తమకు రావా? అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేయడానికా? లేక మాటలతో కాలయాపన చేయడానికా? అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరును తూర్పార బట్టారు. తాము తమ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే 90 శాతం ఎక్కువే అమలు చేశామని కేసీఆర్ గుర్తు చేశారు. అడగని పథకాలు కూడా అమలు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వందశాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని కేసీఆర్ ఉద్ఘాటించారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టిన భయపడాల్సిన పని లేదని పార్టీ శ్రేణులకు భరోసారి ఇచ్చారు. అరెస్టులకు, కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. లీగల్‌గా పోరాడుదామని పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అందరూ కష్టపడి పని చేయాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు.

# శ్రీ గాయత్రి ఆశ్రమాన్ని సందర్శించిన ఉత్తర భారతదేశ పిఠాధిపతి శంకరచర్య

### కార్తీక సేవా భజన భక్తులను ఆశీర్వాదించిన పిఠాధిపతి



**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాలలో కారికమాసం సేవకార్యక్రమాలను కార్తీక సేవా సభ్యులు శ్రీ గాయత్రి వెంకటేశ్వర ఆశ్రమంలో ఘనంగా నిర్వహిచారు. శుక్రవారం ఆశ్రమంలో కార్తీక సేవా కార్యక్రమం నిర్వహిస్తుండగా ఉత్తర భారతదేశ పిఠాధిపతి శంకరచర్య మహా పుణ్యక్షేత్రమైన శ్రీశైలం పరమశివుని దర్శనార్థం వెళుతు రావిర్యాలలోని శ్రీగాయత్రి వెంకటేశ్వర ఆశ్రమానికి విచ్చేసి అక్కడ భజన చేస్తున్న వారితో కొంత సమయాన్ని వారితో భజన కార్యక్రమంలో పాల్గొని వారిని ఆశీర్వధించి విశ్రాంతి తీసుకుని ఉదయం తిరుగు ప్రయాణం చేసారు. ఇంతటి మహా పిఠాదిపతి రావడంతో ఆశ్రమవాసులు సంతోషం వ్యక్తం చేసారు.



## సమగ్ర సర్వేలో సిబ్బందికి చెదు అనుభవాలు

### ఎన్యుమరేటర్లపైకి కుక్కలు వదిలిన యజమాని

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కుటుంబ సమగ్ర సర్వేలో భాగంగా ఇంటింటికి వెళ్తున్న సిబ్బందిలో కొందరికి చెదు అనుభవాలు ఎదురవుతున్నాయి. కొందరు ఎన్యూమరేటర్లను ఇండ్లలోకి రాకుండా పలువురు దుర్భాషలాడుతున్నారు. ఐడీ కార్డులు లాక్కొని ఫొటోలు తీసుకుంటున్నారని వాపోతున్నారు. పలు ప్రాంతాల్లో సెక్యూరిటీ సిబ్బంది లోపలికి అనుమతించడం లేదంటున్నారు. ఇక హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఓ ఇంట్లో సర్వేకి వెళ్లిన మహిళా ఎన్యూమరేటర్లపై కుక్కలను వదిలారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అపురూప, రమ్యశ్రీ.. అరోరా కాలనీలో కుటుంబ వివరాలు నమోదుచేయడానికి ఓ ఇంట్లోకి వెళ్లారు. అయితే వారిని దుర్భాషలాడిన ఇంటి యజమాని, వారిపైకి కుక్కలను వదిలాడు. దీంతో భయాందోళనకు గురైనవారు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీనిపై విచారణ జరిపి సదరు యజమానిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## పాలనను గాలికొదిలేసి వేరే రాష్ట్రాలకు పర్యటనలా..?

### సీఎం, మంత్రులను నిలదీసిన హరీశ్‌రావు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పాలనను గాలికొదిలేసి సీఎం, మంత్రులు పక్కరాష్ట్రాలకు వెళ్తున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అలాగే మంత్రులు వారి సొంత శాఖలపై నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారని కామెంట్స్ చేశారు. మంత్రులు ఉత్తమ్, భట్టి విక్రమార్క, సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని సమస్యలను గాలికి వదిలేసి వేరే రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా సీఎం, మంత్రులపై ఫైర్ అయ్యారు హరీష్ రావు. పాలనను వదిలి ముఖ్యమంత్రి, మంత్రులు పక్క రాష్ట్రాల పర్యటనలు చేస్తున్నారని మండిపడ్డారు. పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ సొంత జిల్లాలోనే వడ్ల కొనుగోళ్ళు జరగవన్నారు. బిల్లులు విడుదల చేయడం లేదని గ్రామ పంచాయతీ కార్యాలయం తాకట్టు పెట్టే పరిస్థితి వచ్చినా ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క పట్టించుకోవడం లేదని విమర్శించారు. మంత్రి సీతక్క జిల్లాలోనే మద్దతు ధరకు పత్తి అమ్ముకోలేక రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నా కనికరించరని వ్యాఖ్యలు చేశారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగి గురుకులాల్లో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర వీడరన్నారు. రాష్ట్రంలో ఇన్ని సమస్యలు అంటే.. ఇవేవీ పట్టనట్లు, రాష్ట్ర ప్రజలకు సమస్యలే లేనట్లు.. ముఖ్యమంత్రి సహా మంత్రులు పక్క రాష్ట్రాల ఎన్నికల ప్రచారానికి పయనమయ్యారని దుయ్యబట్టారు. పాలన గాలికి వదిలి ఝూర?ండ్ ఎన్నికల ప్రచారానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేరళకు మంత్రి సీతక్క, మహారాష్ట్రకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యూ కట్టిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గారడి మాటలు చెప్పేందుకు గాలి మోటార్లు వేసుకుని బయల్దేరిన ముఖ్యమంత్రి, మంత్రుల్లారా.. మీరు చెప్పిన మార్పు అంటే ఇదేనా అంటూ హరీష్ రావు ఎక్స్‌లో పోస్టు చేశారు.

## మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు కేకు ముక్కల్లా ప్రాజెక్టులు

### ప్రాజెక్టులో భారీగా అవినీతి.. మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆరోపణలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నారాయణపేట..కొడంగల్ లిఫ్ట్ పనులు మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్‌కు అప్పగించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లిఫ్ట్ ద్వారా రేవంత్ రెడ్డి భారీ అవినీతికి పాల్పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పనులు మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు కేకు ముక్కల్లా పంచారు. ఎల్ అండ్ టీ, ఎన్‌సీసీ(నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ) లాంటి కంపెనీలను కాదని ఎక్కువ కోట్ చేసిన మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు ఎలా కట్టబెడుతారు..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదానికి కారణమైన మేఘాను బ్లాక్ లిస్టులో పెట్టాల్సింది పోయి మేఘాకే ఈ ప్రాజెక్టును గిఫ్ట్‌గా ఇచ్చారు. కాంగ్రెస్ ఖజానా నింపుకునేందుకు తెలంగాణను ఏటీఎంగా వాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంటే రూ. 4,350 కోట్ల ప్రజాధనాన్ని కొందరికి అప్పగించారు. ఈ అవినీతి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు. అయితే మొదట టెక్నికల్ బిడ్స్ తెరిచి నిర్మాణ సంస్థల అర్హతలు, సాంకేతిక అంశాలను అధికారులు పరిశీలించారు. ఎల్ అండ్ టీ, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అనర్హతకు గురైనట్లు అధికారులు తెలిపారు. ప్రైస్ బిడ్స్ తెరవగా మిగిలిన రెండు సంస్థలు ఒక్కో ప్యాకేజీ దక్కించుకున్నాయి. మొదటి ప్యాకేజీ కింద రూ. 1,134.62 కోట్ల పనులకు పిలిచిన టెండర్‌కు 3.9 శాతం అధికంగా కోట్ చేసిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎల్-1గా నిలిచింది. 4.85 శాతం అధికంగా కోట్ చేసిన మేఘా ఎల్-2గా నిలిచింది. రెండో ప్యాకేజీ కింద రూ. 1,126.85 కోట్ల పనులకు పిలిచిన టెండర్‌కు 3.95 శాతం అధికంగా కోట్ చేసిన మేఘా ఎల్-1గా, 4.80 శాతం అధికంగా కోట్ చేసిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎల్-2గా నిలిచాయి.

## ఇక్కడ మీకేం పని..?

### తెలంగాణ అధికారులను నిలదీసిన ఏపీ అధికారులు

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద రీడింగ్ విషయంలో ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య వివాదం చెలరేగింది. శనివారం ఉదయం సాగర్ కుడి కాలువ వాటర్ లెవల్స్ తీసుకోవడానికి తెలంగాణ అధికారులు వెళ్లారు. దీంతో ఆంధ్ర అధికారులు వారిని అడ్డుకుని.. ఇక్కడ మీకేం పని అంటూ నిలదీశారు. నీటి విడుదలకు సంబంధించిన లెక్కలు చేప్పేది లేదని, రీడింగ్ తీయొద్దంటూ అడ్డుకున్నారు. మీరు ఎవరికైనా చెప్పుకోండని బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో విషయాన్ని తెలంగాణ ఇరిగేషన్ అధికారులకు, కేఆర్ఎంబీ సమాచార గ్రూపులతో పాటు అధికారులకు నాగార్జునసాగర్ డ్యాం నిర్వహణ ఇరిగేషన్ సిబ్బంది సమాచారం అందించారు. దీంతో ఇరు రాష్ట్రాల అధికారులను కేఆర్ఎంబీ అధికారులు సర్ధిచెప్పారు. గతేడాది నవంబర్‌లో నాగార్జున సాగర్ డ్యామ్‌పై తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పాడిన విషయం తెలిసిందే. ఇరు రాష్ట్రాల మధ్య జలవివాదం తలెత్తడంతో ఏపీ, తెలంగాణ పోలీసులు డ్యామ్‌పై పెద్దఎత్తున మోహరించారు. డ్యాప్‌పై కంచెలు వేసి ఇరువైపులా భారీగా బలగాలను దించడంతో యుద్ధవాతావరణం నెలకొన్నది. సరిగ్గా ఏడాది తర్వాత మళ్లీ నవంబర్‌లోనే ఇరు రాష్ట్రాల మధ్య వివాదం చెలరేగడం విశేషం.

## ధాన్యం కేంద్రాల్లోనే మొలకలొస్తుంటే సీఎంకు సిగ్గులేదా..?

### రైతులపై రేవంత్‌ది బస్మాసుర హస్తం.. రైతులంటే ఎందుకంతా చులకన..?

### వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**భువనగిరి, (క్రైమ్ మిర్రర్):** 25 రోజులుగా వరి కొనుగోలు కేంద్రాల వద్దనే ఉండటంతో అక్కడే వాటికి మొలకలొస్తున్నాయని, వాటిని చూసైనా సీఎం రేవంత్‌కు సిగ్గు అనిపించడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ౦తులపై కాంగ్రెస్ బస్మాసుర హస్తంగా మారిందన్నారు. యాదాద్రి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంతోపాటు రేవన్నపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 20 రోజులైనా కాంగ్రెస్ సర్కారు ధాన్యం కొంటలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేశారు. అయితే స్విచ్ ఆఫ్ రావడంతో అడిషనల్ కలెక్టర్‌తో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ట్రాన్స్?పోర్టు, బస్తాలు, బస్తా సుతిల్?, హమాలీ చార్జీలు ఇలా మొత్తం కేంద్రమే రాష్ట్రానికి చెల్లిస్తుందన్నారు. సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ సహా ఐకేపీ వారికి కూడా కేంద్రమే కమిషన్ ఇస్తున్నదని, రాష్ట్ర సర్కారు కొనుగోళ్ల కోసం ఒకవేళ బ్యాంకు నుంచి అప్పు తీసుకుంటే దాని వడ్డీ కూడా కేంద్రమే చెల్లిస్తుందని తెలిపారు. రైతుల ధాన్యం కొనడంలో రాష్ట్ర సర్కారుకు వచ్చిన ఇబ్బంది ఏంటి?' అని నిలదీశారు. స్థానిక అధికారులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులంటే అంత చులకనా.. అంత నిర్లక్ష్యమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం వస్తే అందరు పరిగెత్తుతారు.. ఇదేనా రైతంటే ఈ ప్రభుత్వానికి గౌరవం అంటూ ఫైరయ్యారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు. ప్రభుత్వం ధాన్యం కాంటా చేయకపోవడంతో దళారులు తక్కువ ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొంటున్నారని విమర్శించారు. ఇంత జరిగినా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఏంటని అధికారులను నిలదీశారు. ధాన్యం దళారుల పాల్జేసుకుని నష్టపోవడమే రైతులకు దిక్కా అంటూ మండలించారు.

## మూసీ అభివృద్ధి పేరుతో జీవన విధ్వంసం

### మూసీ ప్రాజెక్టును అదానీ, మెగా కృష్ణారెడ్డికి అప్పగించే కుట్ర

### బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సీఎం రేవంత్ తీరుతో రాష్ట్రంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని, మూసీ అభివృద్ధి పేరుతో జీవన విధ్వంసం చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ ఆరోపించారు. శనివారం తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ 40 ఏళ్లకు పైగా ప్రజా జీవితంలో ఉన్నారని ఉద్ఘాటించారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి పాచి కల్లు తాగిన వారి లెక్క మాట్లాడారని మండిపడ్డారు. పదవులను త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని తెలిపారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి మాదిరి గల్లీ రౌడీలు కూడా మాట్లాడరని చెప్పారు. కేసీఆర్ వయసుకు గౌరవం ఇవ్వకుండా నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ బర్త్ డే విషెస్ చెప్పలేదని బాధతో మాట్లాడినట్లు ఉన్నారని చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదని అన్నారు. సీఎం పదవి పోతుందని ఫ్రస్టేషన్‌లో రేవంత్ రెడ్డి ఉన్నారని దెప్పిపొడిచారు. మూసీ అభివృద్ధి చేయొద్దని కేటీఆర్, హరీష్ రావు ఎప్పుడైనా వద్దన్నారా అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టును అదానీ, మెగా కృష్ణారెడ్డికి అప్పగించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఏమైనా గంజాయి తాగి మాట్లాడుతున్నారా అని విమర్శించారు. మూసీ అభివృద్ధికి డీపీఆర్ అడిగితే తప్పా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిట్టడానికే రేవంత్ రెడ్డి పాదయాత్ర పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఆంధ్రాకు అనుకూలంగా ఉన్నారని విమర్శలు చేశారు. కొరియాలో చింగే చాంగ్ నది విషయంలో అక్కడి ప్రధాని జైలుకు వెళ్లారని అన్నారు. మూసీ నది విషయంలో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్తారని చెప్పారు. రేవంత్ రెడ్డిపై సుమోటోగా కేసు పెట్టి జైల్లో పెట్టాలని అన్నారు. కోమటిరెడ్డికి బుద్ధి,జ్ఞానం లేదని మండిపడ్డారు. ఇరవైఏళ్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నకోమటిరెడ్డి ఎన్నడైనా ఫ్లోరైడ్ బాధితులను ఆదుకున్నారా అని ప్రశ్నించారు. జలసాధన సమితి ధర్నాలో కోమటిరెడ్డి ఎప్పుడైనా పాల్గొన్నారా...? అని నిలదీశారు. కోమటిరెడ్డి తెలంగాణ కోసం దొంగ దీక్ష చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి సంకర జాతి భాష మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ భాష ఇది కాదని.. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి తెలుసుకుని మాట్లాడాలని అన్నారు. ఇలాగే మాట్లాడితే తాము చూస్తు

## దళిత బంధు నిధులు విడుదల చేసే వరకూ పోరాటం ఆపను

### నన్ను చంపిననా పర్వాలేదు కానీ దళిత బంధు విడుదల చేయండి

### అంబేద్కర్ విగ్రహం వద్ద కౌశిక్‌రెడ్డి నిరసన.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నా చేయి విరగొట్టినా పర్వాలేదు.. నన్ను చంపినా హుజురాబాద్ నియోజకవర్గంలోని నా దళితబిడ్డలకు రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేసే వరకు పోరాడుతూనే ఉంటాను అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు రెండో విడుత నిధుల కోసం దళిత సోదరులతో కలిసి పాడి కౌశిక్ రెడ్డి నిరసనకు దిగారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి దాడికి పాల్పడ్డారు. దీంతో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చేరిన కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ నా చేయి విరగ్గొట్టినా పర్వా లేదు.. నన్ను చంపినా పర్వాలేదు.. కానీ నా దళిత బిడ్డలకు మాత్రం దళితబంధు ఇవ్వకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణలోని దళిత బిడ్డలకు కేసీఆర్ దళితబంధు ఇస్తే.. ఈ రేవంత్ రెడ్డి రూ. 12 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశాడు. నీవు ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగితే ఈ విధంగా దాడులు చేయిస్తావా..? లాఠీఛార్జ్ చేయిస్తావా..? అని రేవంత్ రెడ్డిపై కౌశిక్ రెడ్డి నిప్పులు చెరిగారు. నన్ను హత్య చేసేందుకు కుట్ర చేశారు. పోలీసుల కుట్రలను నా దళిత సోదరులు అడ్డుకున్నారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని దళిత సోదరులు పోలీసులతో కొట్లాడిన తర్వాత నన్ను హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. దళిత సోదరులే ఇవాళ నా ప్రాణాలను కాపాడారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

**ఆర్థిక సాయం అడిగితే దాడి చేస్తారా? : కేటీఆర్**

దళితులకు దళితబంధు ఆర్థిక సాయం అడిగితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేస్తారా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే..? అని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు పని చేస్తున్నారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పకుండా పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నారు. అరికెపూడి గాంధీతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం చేశారు.




## సమగ్ర సర్వేతో సామాజిక వివక్ష రూపుమాపు

### మాజీ ఎంపీ వి.హనుమంతరావు

**హై**దరాబాద్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక వివక్షను రూపుమాపేందుకు దోహదపడుతుందని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. సమ గ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమైన నేపథ్యంలో బాగ్‌అంబర్‌పేటలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. హనుమంత రావుతో పాటు అంబర్‌పేట కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ సి. రోహిణ్‌రెడ్డి హాజరై క్షీరాభిషేకం చేశారు. అలాగే, అంబర్‌పేట డీఎంసీ మారుతి దివాకర్ ఆధ్వర్యం లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో పాల్గొని ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. అనంతరం వి.హనుమంత రావు మాట్లాడుతూ, జనాభాకు అనుగుణంగా రాజ్యాంగ ఫలాలు అన్ని కులాలకు అందాలంటే సమగ్ర కులగణన జరగాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావించిందన్నారు. ఇందులో భాగంగానే తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి చేత ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. తర్వాత దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఈ సర్వేను నిర్వహించేలా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. రోహిణ్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జరిగే సర్వేలో ప్రజలందరూ పాల్గొనే విధంగా కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు శంబుల ఉషశ్రీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శంబుల శ్రీకాంత్‌గౌడ్, ఖైర తాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్, మాజీ కార్పొరేటర్లు రాంబాబు, పుల్లా నారాయణ స్వామి, పులిజగన్, గరిగంటి శ్రీదేవి రమేష్ తదితరులు పాల్గొన్నారు.'దమ్ముందా ఆ ఆంధ్రా కాంట్రాక్టర్‌ను ఆయన ఈస్టిండియా కంపెనీని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి తీసివేయడానికి..? దమ్ముందా లేదా..?' అంటూ ప్రశ్నలు సంధించారు. 'సీఎం అయ్యి ఉండి మేఘాకు గులాంగిరీ చేస్తున్నావా..?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ లోపాల గురించి ప్రశ్నించే శక్తి రావడానికి మీకింకా ఎంత సమయం పడుతుంది..?' అని కేటీఆర్ ఆంగ్లంలో ప్రశ్న వేశారు. 'తెలంగాణకు తొలి ప్రాధాన్యం అనే ఆలోచన రావడానికి మీకు ఇంకా ఎన్ని రోజులు కావాలి..?' అని నిలదీశారు. ఈ పోస్టుతోపాటు 'సుంకిశాల ఘటనలో కాంట్రాక్టర్‌పై చర్యలేవీ' అనే శీర్షికతో ప్రచురితమైన పత్రికా క్లిప్పింగ్‌ను కేటీఆర్ జత చేశారు.

## ప్రభుత్వ పాలన తీరు మారడం లేదు

### గురుకులాల్లో పరిస్థితి మరీ అధ్వానం : మాజీ మంత్రి హరీశ్‌రావు



గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనల పట్ల మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా, ప్రభుత్వ తీరు మారడం లేదని.. గురుకుల విద్యార్థుల కష్టాలు తీరడం లేదని అన్నారు. ఇప్పటికీ అదే నిర్లక్ష్యం, అదే అలసత్వం కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజనింగ్ వల్ల మంచిర్యాల గిరిజన గురుకులంలో 12 మంది విద్యార్థినులు ఆసుపత్రి పాలైన ఘటన గడిచి 24 గంటలు కూడా కాకముందే, మరోసారి వాంతులు, కడుపునొప్పితో విద్యార్థులు ఆసుపత్రికి చేరుకున్న పరిస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు సరైన వైద్యం అందించలేని దుర్మార్గ దుస్థితికి ఈ ప్రభుత్వం చేరుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గాడి తప్పిన పాలనకు వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు నిదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు. నిర్మల్, వాంకిడి, మంచిర్యాల గురుకులాల్లో ఇప్పటి వరకు మొత్తం 94 మంది ఆసుపత్రుల పాలవ్వగా, ఇంద్రవెల్లి, నిర్మల్ గురుకులాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జ్వరంతో ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న వాంకిడి గురుకులానికి చెందిన ముగ్గురు విద్యార్థుల పరిస్థితి ఇంకా అలాగే ఉందని.. అయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని మండిపడ్డారు. మొద్దు నిద్ర వీడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను పోను బిడ్డో సర్కారు దవాఖానకు అనేది ఏండ్ల నుంచి వస్తున్న కాంగ్రెస్ పాలన మార్క్ అయితే, ఇప్పుడు నేను పోను బిడ్డో గురుకుల పాఠశాలకు అనేది కాంగ్రెస్ సర్కారు నయా మార్క్ గా మారిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆసుపత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, పతనమవుతున్న గురుకులాలపై సమీక్ష నిర్వహించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# విద్యా,వైద్యరంగాలపై నిర్లక్ష్యం తగదు !

అందరికీ ఉచిత విద్య, వైద్యం అన్నది ఎండమావిగానే మారుతోంది. ఈ రంగాలపై బడ్జెట్ కేటాయింపులు పెంచి బలోపేతం చేద్దామన్న ఆలోచన ఏ ప్రభుత్వానికి ఉండడం లేదు. అదితెలంగాణ కావచ్చు, ఎపి కావచ్చు..విద్యావైద్యరంగాలను అంటరానివిగా చూస్తున్నారు. ఈ రెండు రంగాల బలోపేతంతో వ్యవస్థను మార్చవచ్చు. ప్రజల్లో సామాజిక పరివర్తన తీసుకుని రావచ్చు. కానీ ఏ ప్రభుత్వం కూడా అలా చేయడం లేదు. సర్కార్ బళ్ల గొప్పదనం గురించి పదేపదే చెబుతున్న సిఎం రేవంత్రెడ్డి ఇందుకు తగ్గట్లుగా అడుగులు వేయడం లేదు. మేధావులను సంప్రదించడం లేదు. ప్రజలతో చర్చించడం లేదు. గురుకులాల వల్ల తల్లి దండ్రుల ప్రేమకు పిల్లలు దూరం అవుతున్నారంటున్న సిఎం రేవంత్ వీటిని మార్చే అవకాశం ఉన్నా అలా చేయడం లేదు. నిజానికి గతంలో ఉజ్వలంగా వెలిగిన ప్రభుత్వ స్కూళ్లు ఎందుకు వట్టి పోతున్నాయో పట్టించుకోవడం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఒకనడా గ్రామాల వైద్య సేవలను తీర్చేవి. కానీ ఇప్పుడవి కనుమరుగు అయ్యాయి. ప్రతి గ్రామంలో స్కూళ్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తే తప్ప గ్రామాలు బలపడవు. అందిరీకి, విద్య, ఆరోగ్యం అందడం లేదని ప్రభుత్వం గుర్తించడం లేదు. పాఠశాలలను అన్నరకాలుగా బలోపేతం చేసి, అక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతి కల్పించినట్లు అయితే ఏ సమస్యా రాదు. స్కూళ్లను అన్ని విధాలుగా పటిష్టం చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న 28 సమీకృత గురుకులాల ఏర్పాటు పథకం ద్వారా విద్యారంగం బలోపేతం అవుతుందన్న మాటల్లో నిజం లేదు. పాఠశాల స్థాయిలో విద్యను బలోపేతం చేయడం మాని ఇలాంటి గురుకులాలతో అందరికీ విద్యను అందచేయడం సాధ్యం కాదు. ఓ రకంగా చెప్పాలంటే ప్రభుత్వం అందరికీ సమాన విద్య అనే బాధ్యతల నుంచి వైదొలగడంగానే చూడాలి. కేవలం ఈ గురుకులాలతో కాంట్రాక్టర్లను బతికించడం తప్ప మరోటి కాదు. అవే డబ్బులతో గ్రామాల్లో ఉన్న స్కూళ్లను పరిశుభ్రంగా ఉంచుతూ వసతులు కల్పిస్తే అంతకు మించిన సౌకర్యాలు అక్కర్లేదు. ఇంచుమించు గత పదేళ్లుగా కేసీఆర్ అనుసరించిన సామాజిక గురుకులాలకు రేవంత్ ప్రవేశ పెడుతున్న పథాకానికి పెద్దగా తేడాలేదు. గత పదేళ్ళుగా గురుకులాల పేరుతో కేసీఆర్ చేసిన విద్యారంగ విధ్వంసానికి పాల్పడ్డారు. గురుకులాల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ప్రచారార్భాటాలతో మభ్య పెట్టారు. వాటి ఫలితమే ఇప్పుడు చూస్తున్న సమస్యలు. గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ మొదలు అన్ని సమస్యలు కెసిఆర్ ప్రభుత్వం కారణంగా చెప్పుకోవాలి. తొలుత కేసీఆర్ కేజీ టూ పీజీ అంటూ ఊదరగొట్టారు. ప్రచారం చేసి తుస్సుమనిపించారు. ఈ క్రమంలో అసలు విద్యను పక్కనపెట్టి కుల ప్రాతిపదికన గురుకులాల ఏర్పాటు చేయడం మూలంగా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. కులాల వారి విద్య వల్ల పిల్లల్లో విభేదాలు రావడం సహజంగానే ఉన్నాయి. కులమతాలకు అతీతంగా అందరికీ విద్య అన్నది కేవలం పాఠశాలల ద్వారానే సాధ్యం. దీనిపై ప్రభుత్వాలు శ్రద్ధ పెట్టడం లేదు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కూడా నేటికీ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థలు గ్రామాల్లోకి చొచ్చుకు వచ్చాయి. ఊరూరా కాన్వెంట్ స్కూళ్లకు పంపడం అలవాటు చేసుకున్నారు. మరోపక్క గురుకులాల్లో తాత్కాలిక ప్రాతిపదికన సిబ్బందిని నియమించి సరైన విద్యా సామర్థ్యాలు అందించడంలో విఫలం కావడం కారణంగా అవి కూడా కళ తప్పాయి. మరోపక్క ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సంఖ్యలో విద్యార్థులు లేక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తరగతి గదుల్లో కాలక్షేపం చేసే పరిస్థితి కనిపిస్తోంది. ఈ పరిస్థితిని గతంలో విమర్శించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అయినా దృష్టి పెట్టలేదు. గ్రామాల్లో ఉన్న బడుల్లో సౌకర్యాలు కల్పించి, విద్యార్థుల సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకోవాల్సిందిపోయి, ఈ సమీకృత గురుకులాల ఆలోచన చేయడం ద్వారా మొత్తం వ్యవస్థనే ధ్వంసం చేస్తున్నారు. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పేరుతో ఏవో వేళ్ళ మీద లెక్కపెట్టే పాఠశాలల్ని ప్రారంభించి అంతర్జాతీయ ప్రమాణాల పేరుతో వంచన చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో విద్యారంగం మరీ కుదేలవడం ఖాయం. పెద్ద సంఖ్యలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల మూతపడడానికి ఇవి తోడ్పడతాయి. విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడిచేందుకే పాలక పక్షాలు ఇలాంటి కసరత్తులు అన్నీ చేస్తున్నాయన్న భావన కలుగుతోంది. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీల మూలంగా గ్రామీణ పేదలు, మురికి వాడల ప్రజలు, సామాజికంగా వెనుకబడిన వర్గాల వారికి ఎందరికి న్యాయం జరుగుతుందీ అనేది ప్రశ్నార్థకమే!? మెరిట్ ప్రాతిపదికన ఏ కొద్దిమందికో అంతర్జాతీయ ప్రమాణాల భ్రమలో విద్యను అందిస్తామని చెప్పి మెజారిటీ వర్గాలకు అన్యాయం చేయడమే జరుగుతుంది. లక్షలాది సంఖ్యలో ఉన్న ప్రభుత్వ విద్యార్థులను గాలికొదిలి తెలివైన వారిని కొందరిని ఎంపిక చేసి మరింత మెరుగైనవారిగా మారుద్దామన్న ప్రయత్నాలు మాత్రం జరుగుతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మారుస్తామని ప్రకటనలు ఇచ్చారు. ఆ మేరకు నిబద్ధత కలిగిన ఆకునూరి మురళి లాంటి మాజీ ఐఏఎస్ అధికారిని చైర్మన్‌గా, తెలంగాణా రాష్ట్రంలో విద్యారంగంలో ఎంతో అనుభవం ఉన్న మేధావులను కమిటీ సభ్యులుగా విద్యా సలహా మండలిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతవరకు బాగానే ఉంది. మరి ఆ కమిటీ సిఫార్స్ లేకుండా విద్యార్థుల సంఖ్యను ఎలా పెంచగలుగు తుందన్నది చెప్పాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ పద్దితో నడవడం మాని, ప్రజలకు అవసరపడే, అందుబాటులో ఉండే స్కూళ్లను బలోపేతం చేయాలి. అలాగే ఆరోగ్యశ్రీతో పనిలేకుండా వైద్యరంగాన్ని బలోపేతం చేయాలి. అప్పుడే సంకల్పం నెరవేరుతుంది.

## బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువుల రక్షణ

### తక్షణ చర్యలు తీసుకునేలా ఒత్తిడి పెంచాలి

**బం**గ్లాదేశ్ హిందువుల పరిస్థితులపై ప్రభుత్వం, ఇక్కడి విపక్ష నేతలు పెద్దగా స్పందించడం లేదు. అక్కడ హిందువుల తమపై దాడులకు నిరసనగా ఇటీవల వరుసగా ర్యాలీలతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత్‌లో చీమ చిటుక్కుమన్నా మైనార్టీల గురించి ప్రస్తావించే ప్రపంచ దేశాలు, కమ్యూనిస్టులు కూడా స్పందించడం లేదు. బంగ్లాదేశ్ లో ఇటీవల హింసాత్మక ఘటనలకు బలైన వారి చిత్రాలు హృదయ విదారకంగా ఉన్నాయన్నారు. బంగ్లాదేశ్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు ప్రదీప్ భౌమిక్‌ను పగటి వెలుగులో క్రూరంగా హ్యాకింగ్ చేయడం నుంచి హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం వరకు మైనారిటీలను దారుణంగా చంపడం, హిందూ మైనారిటీలపై క్రైస్తవులు, బౌద్ధులపై హింసను లక్ష్యంగా చేసుకోవడం వరకు,అహ్మదీయులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నారన్నారు. బంగ్లాదేశ్‌లో తక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. శాంతి భద్రతలను పునరుద్ధరించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వానికి హెచ్చరికలు చేయాలి. బంగ్లాదేశ్‌లోని మైనారిటీలు, హిందువులందరికీ భద్రత, భద్రతతో పాటు స్థిరత్వం కోసం భారత్ ఒత్తిడి పెంచాలి. బంగ్లాదేశ్‌లో హిందువుల ఆలయాలు, ఇళ్లు, వ్యాపార సంస్థలపై దాడిని నిరసిస్తూ ఢాకా, తదితర ప్రాంతాల్లో వేలాదిమంది హిందువులు ఆందోళనలు నిర్వహించారు. మైనారిటీలను వేధిస్తున్నవారిపై విచారణ వేగవంతానికి ప్రత్యేక ట్రైబ్యునళ్లను ఏర్పాటు చేయాలని, పార్లమెంటులో 10 శాతం సీట్లను మైనారిటీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసాత్మక దాడులు పెరగడాన్ని నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వివిధ మానవహక్కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వద్ద కూడా ఆందోళన నిర్వహించారు.

## నిజాయితీ కొరవడుతున్న కేసులు

రజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు కొనసాగుతున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. జగన్ విషయంలో చేసిన ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయలేదని అంటుఎన్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. గతంలోనే ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అయినా.. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగపరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీల్లో ఆందోళన చెందుతున్నాయి. పొంగులేటి, గ్రంధి శ్రీనివాస్ లాంటి వారిని తప్ప పెద్ద తలకాలయ జోలికి వెళ్లడం లేదు. దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి తాజా నిదర్శనం. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడి విపక్ష నేతలను

లక్ష్యంగా చేసుకుంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రీవాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ప్రత్యేకహోదా కోసం నిలదీసినందుకు ఇడి తనను వేధిస్తోందంటూ గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ఏకంగా రాజకీయాలకు గుడ్‌బై చెప్పడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించేవారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయితే, నేరం రుజువై శిక్ష పడింది మాత్రం కేవలం 10 మందికి మాత్రమే! గడిచిన 18 ఏళ్లలో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్‌ఏ) కింద 5,422 మందిపై ఇడి కేసులు పెట్టి దర్యాప్తు చేయగా, 23మందికి మాత్రమే శిక్ష పడింది. ఇది కేవలం 0.5శాతం మాత్రమే! దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణంగానే అంతా ఇడి అంటే భయపడుతున్నారు. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది.

తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది.

# మణికొండలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశం

## హాజరైన మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాల.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు కోరిన బీఆర్ఎస్ నాయకులు




గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ పరిధిలో శనివారం బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ హాజరయ్యారు.

పుప్పాలగూడలోని మాజీ సర్పంచ్ సునీతారాజ్కుమార్ ఇంట్లో శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్త లతో సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడంతో పాటు పలు ప్రజా సమస్యలపై చర్చించారు. అదే విధంగా నవంబర్ 28తో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి 75 సంవత్సరం పురస్కరించుకోని ఆయనను స్మరిస్తు విగ్రహాల ఏర్పాటు కోసం తీర్మాణించారు. పుప్పాలగూడ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో, తానాషా హుడా కాలనీలో మరో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తీసుకున్న అభిప్రాయాలను లిఖితపూర్వకంగా తీసుకోని మణికొండ మున్సిపల్ కమీషనర్ను అనుమతి కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నవీన్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభ గళ్ళ ధనరాజ్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్, ప్రకాష్, ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణరావు, బొమ్మూ ఉపేందర్ నాథ్ రెడ్డి, యాలాల కిరణ్, షేక్ ఆరిఫ్, బాబురావు, సుమన్, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి, కీర్తిలతాగౌడ్, సుమ, టైగర్ రేఖ, మంజు, ప్రవీణ్, శ్రీబాబు, గణేష్, సంతోష్, రమేష్, జై, అశోక్, బబ్లూ, శ్రీనివాస్, మహేందర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటరు లిస్టులో పేర్లు నమోదు చేసుకోవాలి



**గండిపేట్(క్రైం మిర్రర్):** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు లిస్టులో తమ పేర్లను నమోదు చేసుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉపకమీషనర్ రవికుమార్ సూచించారు. మైలార్దేవ్పల్లి డివిజన్ లోని గణేష్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూత్ నెంబర్ 426, 427, 428, మైలార్దేవ్పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని బూత్ నెంబర్ 363, 367లలో, రాజేంద్రనగర్ ఏవీఎం మోడల్ స్కూల్, ఎన్పిడి రోడ్డు లోని 329, 330, 331లో ఏర్పాటు చేసిన కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ప్రజల నుంచి వస్తున్న ధరఖాస్తులను బీఎల్ వోలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు లిస్టో ఉన్న తప్పోప్పులను సవరించుకునేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసేందుకు(ఫామ్-6), ఓటరు జాబితాలో అభ్యంతరాలకు(ఫామ్-7), జాబితాలో మీ చిరునామా సవరణకు(ఫామ్-8)లను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అఖిల భారత సహకార వారోత్సవాలకు ఆహ్వానం

**మంచిర్యాల ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** ఈ నెల 19 న 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు భీమారం మండలం కాజిపల్లి గ్రామంలో నవంబర్ 19 తారీకున జరిగే 71వ అఖిల భారత సహకార వారోత్సవాలకు ముఖ్య అతిథిగా రావాలని ఈరోజు హైదరాబాద్ తార్నాక లో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇస్తూ శాలువా తో సన్మానం చేసి ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది అని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ తెలిపారు, కార్యక్రమం లో యం కె రాజేష్ వెంకటేష్ పాల్గొన్నారు.





# సమగ్ర సర్వేకు ప్రజల నుంచి మంచి స్పంద వస్తుంది

## మణికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్

**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వేకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని మణికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుటుంబ సర్వే కార్యక్రమాన్ని మున్సిపాలిటీ కమీషనర్ ప్రదీప్కుమార్తో కలిసి ఆయన సందర్శించారు. అధికారులు, సిబ్బంది సమన్వాయంతో పని చేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఈ వివరాలను ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నవీన్ కుమార్, మేనేజర్ శ్రీధర్, ఏఈఈ సంజయ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎంజీఐటీలో ప్రవర్తక్ ఏఐ క్లబ్ ప్రారంభం

**గండిపేట్(క్రైం మిర్రర్):** మహాత్మా గాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ)లో ప్రవర్తక్ ఏఐ క్లబ్ను ప్రారంభించారు. విద్యార్థుల్లో కృత్రిమ మేదస్సు పరిశోధన, అభివృద్ధికి ముఖ్యమైన దశ అన్నారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా డీఆర్డీఎల్ హైదరాబాద్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ జె.వి.ఆర్.సాగర్ హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రముఖ శాస్త్రవేత్త, రక్షణ, పరిశోధనలో కృత్రిమ మేదస్సు భవిష్యత్తుపై తన అనుభవాన్ని పంచుకున్నారు. గెస్ట్ ఆఫ ఆవ్నర్గా విచ్చేసిన ఇండియన్ సర్వర్స్ సీఈవో సాయిసతీష్ విద్యార్థులకు స్ఫూర్తిదాయక ప్రసంగాన్ని అందించారు. విశిష్ట అల్మన్నస్ రవీంద్రబాబు రవులా తన అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ కె.సుధాకర్రెడ్డి, ఏఐ క్లబ్ చైర్ పర్సన్ ప్రొఫెసర్ ఎం.రామాబాయి, ప్రొఫెసర్ ఎస్.ఈశ్వరప్రసాద్లు తమ ఉపన్యాసాలతో మరింత ప్రముఖ్యం పొందారు. సీఎన్ఎస్, ఎన్ఎల్పిపై వర్క్షాప్ను నిర్వహించారు. ఇందులో విద్యార్థులు నూతనమైన కృత్రిమ మేదస్సు ప్రాజెక్టులను రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఎంవోయూ ఒప్పంద సంతకాలు, ఏఐ క్లబ్ విద్యార్థి అంబాసిడర్ నుంచి స్వీకరించారు. భవిష్యత్తులో మరిన్ని ఏఐ సంబంధిత కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.




# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది

## బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్చంద్ర



గండిపేట్(క్రైం మిర్రర్): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్చంద్ర సూచించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమంలో భాగంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎన్యుమరేటర్ల ప్రక్రియను ఆయన శనివారం పరిశీలించారు. 12వ డివిజన్లోని ఎన్యుమరేషన్ బ్లాక్ 39ఏ, 40సి, 42%-%1ఆ లలో పరిశీలించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్లో హౌస్ లిస్టింగ్, స్టిక్కరింగ్ ప్రక్రియను పరిశీలించిన చార్మీనార్ జోనల్ కమీషనర్



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు ఇంటి వద్దకు వచ్చే ఎన్యుమరేటర్లకు సహకరించి తమ పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని చార్మీనార్ జోనల్ కమీషనర్, రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉపకమీషనర్ రవికుమార్లు సూచించారు. రాజేంద్రనగర్, మైలార్దేవ్పల్లి, ప్రేమావతిపేట్లో జరుగుతున్న హౌస్ లిస్టింగ్, స్టిక్కరింగ్ ప్రక్రియను వారు ఆకస్మికంగా వచ్చి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు ఇంటి వద్దకు వెళ్లి సేకరిస్తున్న వివరాలను అడిగి తెలుసుకోని పలు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రజలు స్వచ్ఛందంగా అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్ సుహాసిని, సూపర్వైజర్ రాహుల్రెడ్డి, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# యాంత్రీక జీవనంలో ప్రజలు తమ ఆరోగ్యాలపై జాగ్రత్తలు తీసుకోవాలి

## ఎంజీఐటీ కళాశాల ఆధ్వర్యంలో మహారాజ్పేట్లో ఉచిత హెల్త్ క్యాంప్

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రస్తుత యాంత్రిక జీవనంలో ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాలపై శ్రద్ధ వహించాలని జేఎన్టియూహెచ్ ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్.శోభారాణి, ఎంజీఐటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్రెడ్డిలు అన్నారు. ఎంజీఐటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మహారాజ్పేట్ గ్రామంలో స్పెషల్ క్యాంప్లో భాగంగా 6వ రోజు లయన్స్ క్లబ్ సహకారంతో సాధారణ ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షలు చేయించుకున్న అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎస్.శోభారాణి మాట్లాడుతూ స్పెషల్ క్యాంప్ ద్వారా వచ్చిన అనుభవాన్ని తమ జీవితంలో కూడా అర్థం చేసుకోవాలని ఈ వారం పాటు చేసినవి మళ్లి కూడా అవసరం అయిన ప్రతి చోట చేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్రెడ్డి మాట్లాడుతూ ఈ క్యాంప్ ఎంజీఐటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ఎంతో అనుభవాన్ని, మంచి అనుభూతిని ఇచ్చిందన్నారు. ఇలాంటి క్యాంప్లు ప్రతి విద్యార్థి మొక్క ఆలోచన సరళిని మారుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.సుధాకర్రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.బాల్రెడ్డి, లయన్స్ క్లబ్ మెంబర్స్ సారంగపాణి, అధ్యాపకులు డాక్టర్ సి.హెచ్.శ్రీనివాస్, కె.పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ నాయకులకు సెన్సర్ బోర్డు పెట్టాలన్న మాజి మంత్రి హరీష్ రావు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఘాటైన వాక్యలు చేసిన హరీష్ రావు

## 50 ఏండ్లు కాంగ్రెస్, 16 ఏండ్లు తెలుగుదేశం పార్టీ లు మూసి నది ని మురికిగ మార్చాయి

## కేసీఆర్ ప్రభుత్వ పథకాలను రేవంత్ రెడ్డి మొత్తం నిలిపివేశారని విమర్శ

## మిషన్ కాకతీయ ద్వార చెరువులను మరమ్మత్తులు చేసిన ఘనత కేసీఆర్ సర్కారుదే

## దమ్ముంటే రేవంత్ రెడ్డి మూసి పరివాహక ప్రాంతంలో పాదయాత్ర చెయ్యాలని డిమాండ్

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 09 : తెలంగాణ రాజకీయాల్లో ఉండే నాయకులు మాట్లాడే భాషకు సెన్సర్ బోర్డు అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉద్యేసించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు మాజి మంత్రి హరీష్ రావు. శనివారం నాడు కొల్చారం లో కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలను నిరసనగ రైతు గర్జన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని హేళన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో 6 గ్యారంటీలు, 16 హామీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ పై వాగ్దానం చేశారని, ఇప్పటివరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా ఏ హామీ పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు. రైతు రుణమాఫీ విషయంలో రేవంత్ సర్కారు వాయిదాల మీద వాయిదాలు వేస్తున్నారు హెద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు 7 వేల 500 రూపాయల చొప్పున ఏడాదికి 15 వేలు రైతు భరోసా నిధులు చెల్లిస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారని విమర్శించారు. వర్షాకాలం పంటలు చేతికొచ్చినప్పటికీ యాసంగి సీజన్ ప్రారంభమైన రైతు భరోసా ఊసేత్తడం లేదన్నారు. నెల రోజుల క్రితం వరి పంట కోతలు ప్రారంభమైనప్పటికీ ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వెయ్యడం లేదన్నారు. రైతులు కొనుగోలు ప్రారంభించాలని రోడ్లెక్కుతుంటే రాష్ట్ర మంత్రులు ముఖ్యమంత్రి గాలి మోటార్లలో ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు తిరుగుతున్నారన్నారని విమర్శించారు. కొల్చారంలో జరిగిన రైతు దీక్షను చూస్తే మళ్ళీ ఉద్యమ రోజులు గుర్తుకొస్తున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కారు మెడలు వంచి రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలయ్యేలా చేసేందుకు రైతు దీక్షలు చేస్తామని ప్రకటించారు. తెలంగాణ వ్యాప్తంగా రైతు దీక్షలు త్వరలో చేపట్టనున్నట్లు హరీష్ రావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అసమర్ధ పాలనను కప్పిపుచ్చుకోవడానికి మైక్ ముందుకు రాగానే తిట్ల పురాణం అందుకుంటున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల ముఖ్యమంత్రి అయితే ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి బూతుల సిఎం గా గుర్తింపు పొందాడని ఘాటుగా విమర్శించారు. గత ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్తు ప్రతి పంటకు ఎకరాకు 5 వేలు రైతుబంధు, ప్రమాదవశాత్తు చనిపోయిన రైతు కుటుంబాలకు ఐదు లక్షలు రైతు బీమా చెల్లిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని పథకాలని నిలిపివేసింది విమర్శించారు. కెసిఆర్ సర్కారు గతంలో కాన్పు జరిగితే ఆడ పిల్లలకు 15 వేలు మగ పిల్లలకు 12 వేల రూపాయలు ఇవ్వడంతో పాటు కేసీఆర్ కిట్లు కూడ ఇచ్చేదని, ప్రస్తుతం ప్రభుత్వం అవన్నీ ఆపేసిందని అన్నారు. మిషన్



కాకతీయ ద్వారా ఎన్నో ఏళ్లుగా మరమ్మత్తులకు నోచుకోని చెరువులు కుంటలను మరమ్మత్తులు చేసి రైతులకు వ్యవసాయానికి అందించిన ఘనత కేసీఆర్ సర్కారు దని గుర్తు చేశారు. ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తానన్న రేవంత్ రెడ్డి మరి చేశాడా అని రైతులను ప్రశ్నించాడు. రెండు లక్షల రుణమాఫీ జరిగిందా 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చారా, నాలుగు వేల పెన్షన్ ఇచ్చారా, అంటూ రైతులను మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. 50 ఏండ్లు కాంగ్రెస్ పార్టీ, 16 ఏండ్లు తెలుగుదేశం పార్టీ లు తెలంగాణ లో అధికారం చేపట్టామని మొత్తం 66 ఏండ్లు రెండు పార్టీలు కలిసిమూసి నది కాలుష్యానికి కారణం కాద అని ప్రశ్నించారు. మూసి కాలుష్యం ప్రక్షాళన పేరుతో వేల కోట్ల కుంభకోణానికి రేవంత్ సర్కార్ తెర లేపిందని ఆరోపించారు. తల విడిచి తోక పట్టినట్లు మూసీ పరివాహక ప్రాంతంలో ఇల్లు కూల్చిన ప్రదేశంలో కాకుండా నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేయడం ఏమిటని రేవంత్ రెడ్డిని హరీష్ రావు ప్రశ్నించారు. దమ్ముంటే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పాదయాత్రలో పాల్గొనాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 11 నెలల పాలనలో ఉన్న అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి మైకు ముందుకు రాగానే తిట్ల పురాణం అందుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి, క్రాంతి కిరణ్, ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ కమిషన్, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు అరిగే రమేష్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు బిఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు భారీ ఎత్తున పాల్గొని రైతు దీక్ష ను విజయవంతం చేశారు.

# గుర్తుతెలియని దుండగులు... వృద్ధురాలి హత్య

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, సిఐ వీరబాబు

## హంతకులను త్వరలోనే పట్టుకుంటాం.. మండల ఎస్ఐ డీ.వెంకటేశ్వర్లు

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** గుర్తు తెలియని దుండగులు ఓ వృద్ధురాలిని హత్య చేసిన సంఘటన వేములపల్లి మండలంలోని మంగాపురం గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారంగా నల్గొండ జిల్లా వేములపల్లి మండలం పరిధిలోని మంగాపురం గ్రామానికి చెందిన అలకుంట్ల లక్ష్మమ్మ (75) తన పెద్ద కుమారుడైన దుర్గయ్య, కోడలు చంద్రకళతో కలిసి గ్రామంలోనే నివాసం ఉంటున్నారు. అయితే శుక్రవారం ఉదయం దుర్గయ్య అతని భార్య చంద్రకళ వ్యవసాయ పనులకు పొలానికి వెళ్ళగా లక్ష్మమ్మ ఒక్కతే ఒంటరిగా ఇంట్లో ఉంటుంది. కుమారుడు దుర్గయ్య, కోడలు చంద్రకళ పొలం పనులను ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా లక్ష్మమ్మ ఇంటి వరండాలో మిగతాజీవిగా పడి ఉండడంతో పక్కవారిని పిలిచి చూడగా అప్పటికే లక్ష్మమ్మ మృతి చెందినట్లు



హత్య చేసి ఆభరణాలను అపహరించినట్లు నిర్ధారించుకొని గ్రామస్తుల సహాయంతో వేములపల్లి ఎస్సై డి వెంకటేశం కు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ వెంకటేశ్వర్లు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజుకు, సిఐ వీరబాబు లకు విషయాన్ని తెలియపరచడంతో వెంటనే డీఎస్పీ మరియు సీఐ లు క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ తో కలిసి రాత్రి సంఘటన స్థలానికి చేరుకొని లక్ష్మమ్మ మృతి దేహాన్ని పరిశీలించగా మృతురాలి చెవ్వు చివర కట్టయి ఉండగా శరీరంపై ఎలాంటి గాయాలు లేకపోవడంతో ఇంటి సమీపంలో వెతకగా ఇంటి గేటు సమీపంలో ఒక చెవి దిద్దు పడి ఉండడాన్ని గుర్తించి దీంతో ఎవరో దుండగలు అభరణాల కోసం లక్ష్మమ్మను హత్య చేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు తెలిపారు. కొడుకు దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు

గుర్తించారు. లక్ష్మమ్మ చెవుల వైపు చూడగా చెవులకు రక్తపు మరకలు ఉండడం గమనించి మెడ మరో చెవి వైపు చూడగా మెడలోని నల్లపూసల గొలుసు, చెవి దిద్దులు, కమ్మలు, లేకపోవడంతో ఎవరో తమ ఇంటికి వచ్చి తన తల్లి లక్ష్మమ్మను

ఎస్సై తెలిపారు. వృద్ధురాలి హత్యకు సంబంధించి పూర్తి వివరాలను రెండు మూడు రోజుల్లో తెలియపరుస్తామని తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నల్గొండ లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# మణికొండలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశం

## హాజరైన మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాల.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు కోరిన బీఆర్ఎస్ నాయకులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో శనివారం బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ హాజరయ్యారు. పుప్పాలగూడలోని మాజీ సర్పంచ్ సునీతారాజ్కుమార్ ఇంట్లో శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్త లతో సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడంతో పాటు పలు ప్రజా సమస్యలపై చర్చించారు. అదే విధంగా నవంబర్ 28తో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని



రచించి 75 సంవత్సరం పురస్కరించుకోని ఆయనను స్మరిస్తు విగ్రహాల ఏర్పాటు కోసం తీర్మాణించారు. పుప్పాలగూడ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో, తానాషా హుడా కాలనీలో మరో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తీసుకున్న అభిప్రాయాలను లిఖితపూర్వకంగా తీసుకోని మణికొండ మున్సిపల్ కమీషనర్ను అనుమతి కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నవీన్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభ గళ్ళ ధనరాజ్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్, ప్రకాష్, ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణరావు, బొమ్మా ఉపేందర్ నాథ్ రెడ్డి, యాలాల కిరణ్, షేక్ ఆరిఫ్, బాబురావు, సుమన్, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి, కీర్తిలతాగౌడ్, సుమ, టైగర్ రేఖ, మంజు, ప్రవీణ్, శ్రీబాబు, గణేష్, సంతోష్, రమేష్, జై, అశోక్, బబ్లూ, శ్రీనివాస్, మహేందర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు కుల గణన సర్వేకు సహకరించి సమాచారం అందించాలి-డిఈవో సుశీందర్‌రావు

**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణనలో ప్రజలంతా భాగస్వాములు కావాలని డిఈవో సుశీందర్‌రావు అన్నారు. కుల గణన సర్వే పర్యవేక్షనలో భాగంగా శనివారం ఎం ఈ ఓ శంకర్ రాథోడ్, సూపర్‌వైజర్ స్వరూపరాణితో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు అందజేశశారు. అందరూ కుల గణనలో పాల్గొని సమాచారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానిక ప్రజలంతా సహకరించాలన్నారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం... పరిపాలన, ప్రజల స్థితిగతుల గురించి ప్రాథమిక వివరాల్ని అందరూ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దమయంత్రి, చంద్రశేఖర్, సుమలత, శ్రీనివాస్, సౌమ్యశ్రీ తదితరులున్నారు.

## భీమ్ భరత్ బర్త్ డే ..కేఎన్ఆర్ టీం సేవా కార్యక్రమాలు

### పేషెంట్లకు, విద్యార్థులకు పండ్లు, గుడ్లు పంపిణి

### 'భీమ్ భరత్ ప్రజల మనిషి' అంటూ కొనియాడిన కొట్టం నర్సింహా రెడ్డి



చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):మొయినాబాద్,చేవెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని పేషెంట్లకు,కేతిరెడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలోని విద్యార్థులకు పండ్లు, గుడ్లు పంపిణి చేశారు.చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి,పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ జన్మదినం సందర్భంగా శనివారం కొట్టం నర్సింహా రెడ్డి (కేఎన్ఆర్)టీం సేవా కార్యక్రమాలను నిర్వహించి ఆదర్శంగా నిలిచారు.భీమ్ భరత్ ప్రజల మనిషి అంటూ కేఎన్ఆర్ కొనియాడారు.అనంతరం కెట్ కట్ చేయించి భీమ్ భరత్ కు ఘన సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు చాటారు.

## తమ భూములను ఆక్రమంగా ఆక్రమించుకున్న శంషాబాద్ మాజీ ఎంపీపీ నీలా మోహన్ నాయక్ పై తగు చర్యలు తీసుకోండి..

### మదనపల్లి తండా గ్రామంలో తీవ్ర ఉద్రిక్త. పోలీసులపై దాడికి యత్నం





**క్రైమ్ మిర్రర్ శంషాబాద్ :** శంషాబాద్ మండలంలోని మదనపల్లి తండా లో ఉన్న సర్వే నెంబర్ 50లో ఉన్న తమ భూమి రక్షించాలంటూ మదనపల్లి తండాకు చెందిన రైతులు తమ భూముల వద్ద ధర్నాకు దిగిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తమ పూర్వికులు నుండి సాగు చేసుకుంటున్న ఈ భూములను దళారీ అయినా శంషాబాద్ మాజీ వైస్ ఎంపీపీ మోహన్ నాయక్ తమ తల్లిదండ్రులను మోసగించి మీద పేపర్లపై సంతాహకాలు పెట్టుకొని తీవ్రంగా మోసానికి పాల్పడినట్లు వారు పేర్కొన్నారు..

**ఎస్ఐపై దాడికి యత్నం**

మదనపల్లి తండా వ్యవహారంలో పరిశీలనకు వెళ్ళిన ఎస్సై పై దాదాపు కొంతమంది వ్యక్తులు దాడికి పాల్పడారు పరిస్థితి ఉధృతంగా మారడంతో సీఐ కలుగజేసుకుని రైతులకు నచ్చజెప్పడంతో వారు సాధించారు

శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ వివరణ శనివారం రాత్రి మదనపల్లి తండాలో పరిస్థితి ఉధృతంగా మారడంతో శంషాబాద్ సీఐ నరేంద్ర తో కలిసి ఘటన స్థలాన్ని శంషాబాద్ ఎమ్మార్వో సందర్శించి అనంతరం మాట్లాడుతూ సదరు రెండు వర్గాలను పిలిపించి వారి వద్ద ఉన్న పత్రాలను పరిశీలన చేస్తామని రెండో వర్గాలను సదురు భూమిలోకి వెళ్ళొద్దని ఆయన సూచించారు.

# ఎక్కువ రేంజ్ అందించే టాప్ 5 ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇవే..

భారతదేశం ఎలక్ట్రిక్ వాహన రంగంలో దూసుకెళ్తోంది. ప్రస్తుతం మార్కెట్లో.. ఎక్కువ రేంజ్ అందించే ఎలక్ట్రిక్ స్కూటర్లు ఉన్నాయి. తక్కువ రేంజ్ అందించే ఎలక్ట్రిక్ స్కూటర్లు కూడా ఉన్నాయి. ఈ కథనంలో దేశీయ మార్కెట్లో ఎక్కువ రేంజ్ అందించే టాప్ 5 ఎలక్ట్రిక్ స్కూటర్ల గురించి తెలుసుకుందాం.

**బ్రిస్క్ ఈవీ ఆరిజన్ ప్రో**



హైదరాబాద్‌కు చెందిన బ్రిస్క్ ఈవీ కంపెనీ మార్చి 2023లో ఆరిజిన్, ఆరిజిన్ ప్రో అనే రెండు ఎలక్ట్రిక్ స్కూటర్స్ లాంచ్ చేసింది. ఆరిజిన్ ప్రో ఎలక్ట్రిక్ స్కూటర్ ఒక సింగిల్ చార్జితో గరిష్టంగా 333 కిమీ రేంజ్ అందిస్తుందని సమాచారం. రూ. 1.20 లక్షల నుంచి రూ. 1.40 లక్షల ధర మధ్య లభించే ఈ స్కూటర్ టాప్ స్పీడ్ గంటకు 85 కిమీ.

**రివోల్ట్ ఎన్ఎక్స్100**

భారతదేశంలో ఎక్కువ రేంజ్ అందించే ఎలక్ట్రిక్ స్కూటర్ల జాబితాలో మరొకటి రివోల్ట్ ఎన్ఎక్స్100. ఈ స్కూటర్ టాప్ వేరియంట్.. ఒక సింగిల్ చార్జితో 300 కిమీ రేంజ్ అందిస్తుందని సమాచారం. 110 కిమీ/గం టాప్ స్పీడ్ కలిగిన ఈ స్కూటర్ ధర రూ.



1,59,000 (ఎక్స్ షోరూమ్).

**సింపుల్ వన్:**

బెంగళూరు బేస్డ్ కంపెనీ అయిన సింపుల్ వన్



ఎలక్ట్రిక్ స్కూటర్ ఒక సింగిల్ చార్జితో ఏకంగా 212 కిమీ రేంజ్ అందిస్తుంది. రూ. 1.54 లక్షల ధర వద్ద లభించే ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ టాప్ స్పీడ్ గంటకు 105



కిమీ. ఇది కేవలం 2.77 సెకన్లలో గంటకు 0 నుంచి 40 కిమీ వరకు వేగవంతం అవుతుంది.

**ఓలా ఎస్1 ప్రో జెన్ 2:**

దేశీయ టూ వీలర్ దిగ్గజం ఓలా ఎలక్ట్రిక్ కంపెనీకి చెందిన ఎస్1 ప్రో జెన్ కూడా ఎక్కువ రేంజ్ అందించే ఎలక్ట్రిక్ స్కూటర్. రూ.1,47,499 ధర వద్ద లభించే ఈ స్కూటర్ ఒక సింగిల్ చార్జితో 120 కిమీ రేంజ్ అందిస్తుందని సమాచారం. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ టాప్ స్పీడ్ గంటకు 120 కిమీ.

హీరో విడా వీ1 ప్రో: సింగిల్ చార్జితో 165 కిమీ రేంజ్ అందించే హీరో విడా వీ1 ప్రో ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ. 1.30 లక్షలు. ఈ స్కూటర్ టాప్ స్పీడ్ 80 కిమీ. ఇందులో 3.94 కిలోవాట్ బ్యాటరీ ఉంటుంది. ఇది లేటెస్ట్ డిజైన్, అప్డేటెడ్ ఫీచర్స్ కలిగి ఉంటుంది. ఇది కూడా దేశీయ మార్కెట్లో ఎక్కువ రేంజ్ అందించే ఎలక్ట్రిక్ స్కూటర్ల జాబితాలో ఒకటిగా ఉంది.




## స్కోడా కొత్త కారు 'కైలాక్' వచ్చేసింది: రూ.7.89 లక్షలు మాత్రమే

దేశీయ విఫణిలో అత్యంత ప్రజాదరణ పొందిన చెక్ రిపబ్లిక్ కార్ల తయారీ సంస్థ స్కోడా మరో కాంపాక్ట్ ఎస్‌యూవీని 'కైలాక్' (%ఖఎశ్రీఖన%) పేరుతో లాంచ్ చేసింది. ప్రత్యేకంగా భారతీయ వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని కంపెనీ ఈ కారును లాంచ్ చేసింది. దీని ధర రూ. 7.89 లక్షలతో ప్రారంభమవుతుంది. ఈ కారు కోసం 2024 డిసెంబర్ 2 నుంచి బుకింగ్స్ స్వీకరించడం ప్రారంభమవుతుంది. ఇప్పటికే మార్కెట్లో అందుబాటులో ఇతర స్కోడా కార్ల కంటే కైలాక్ కొంత భిన్నంగా ఉండటం చూడవచ్చు. 17 ఇంచెస్ అల్లాయ్ వీల్స్ పొందిన ఈ ఎస్‌యూవీ డ్యూయల్ డిజిటల్ స్క్రీన్‌లు, పవర్డ్ డ్రైవర్ సీట్, లెథరెట్ అప్హోల్స్టరీ, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, యాంబియంట్ లైటింగ్, సిక్స్-స్పీకర్ కాంటన్ సౌండ్ సిస్టమ్ వంటి ఫీచర్స్ పొందుతుంది. ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఏబీఎస్ విత్ ఈబీడీ, ట్రాక్షన్ కంట్రోల్ ప్రోగ్రామ్, ఇసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంటింగ్ పాయింట్‌లు, హెడ్‌రెస్ట్‌లు, త్రీ పాయింట్ సీట్ బెల్ట్ వంటి సేఫ్టీ ఫీచర్స్ కూడా కైలాక్ కారులో అందుబాటులో ఉన్నాయి. 189 మిమీ గ్రౌండ్ క్లియరెన్స్ కలిగిన ఈ కారు బూట్ స్పేస్ 1265 లీటర్ల వరకు ఉంటుంది.

## అంబానీ, మిట్టల్‌లకు షాక్.. మస్క్ వైపే కేంద్రం మొగ్గు!

న్యూఢిల్లీ: శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ స్పెక్ట్రంను అంతర్జాతీయంగా పాటిస్తున్న విధానాలకు తగ్గట్లే కేటాయిస్తామే తప్ప వేలం వేయబోమని కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మరోసారి స్పష్టం చేశారు. అయితే దీన్ని ఉచితంగా ఇవ్వబోమని, టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ నిర్ణయించే ధరను కంపెనీలు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలకు ఉపయోగించే స్పెక్ట్రంను కేటాయించాలే తప్ప భారతీయ టెల్కోలు కోరుతున్నట్లుగా వేలం వేయరాదని కోరుతున్న స్టార్‌లింక్ చీఫ్ ఎలాన్ మస్క్‌కు ఈ పరిణామం సానుకూలం కానుంది. ఈ స్పెక్ట్రంను వేలం వేయాలని దేశీ దిగ్గజాలు జియో, ఎయిర్‌టెల్ కోరుతున్నాయి.



## భారీగా తగ్గిన బంగారం ధర.. గోల్డ్ మార్కెట్ క్రాష్

### హైదరాబాద్‌లో ఒక్కరోజే రూ.1,790 డౌన్ తులం విలువ రూ.78,560కి పతనం

### రూ.2,900 క్షీణించిన కిలో వెండి రేటు

న్యూఢిల్లీ: రికార్డులతో హోరెత్తిస్తూ వేగంగా పెరుగుతూపోయిన బంగారం, వెండి ధర లు.. అంతే త్వరగా కిందికి దిగొస్తున్నాయి. గురువారం ఒక్కరోజే తులం పసిడి విలువ హైదరాబాద్ మార్కెట్‌లో రూ.1,790 పడిపోయింది. రూ.80వేల మార్కుకు దిగువన ముగిసింది. ఢిల్లీలో కిలో వెండి రేటు రూ.2,900 పతనమైంది. స్థానిక జ్యుయెల్లర్స్ నుంచి డిమాండ్ మందగించడమే ఈ ధరల క్షీణత వెనుక ఉన్న ప్రధాన కారణమని అఖిల భారత సరఫా అసోసియేషన్ వర్గాలు చెప్తున్నాయి. అయితే అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న పరిణామాలూ దేశీయ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. గత గురువారం ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పుత్తడి ధర మునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ. 82,400 పలికింది. అయితే ఈ గురువారం రూ. 79, 500కు పరిమితమైంది. ఈ ఒక్కరోజే రూ.1,650 తగ్గుముఖం పట్టగా, గడిచిన వారం రోజుల్లో రూ.2,900 దిగినైట్టైంది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ పసిడి తులం ధర రూ.1,790 పడిపోయి రూ.78,560 వద్ద నిలిచింది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత లేదా బంగారు ఆభరణాలు) రూ.1,650 తగ్గి రూ.72,000గా ఉన్నది. బంగారంతోపాటు వెండి ధరలూ వెలవెలబోతున్నాయి. గురువారం ఢిల్లీలో కిలో ధర రూ.2,900 దిగజారి రూ.93,800గా నమోదైంది. ముఖ్యంగా నాణేల తయారీదారులు, పారిశ్రామిక వర్గాల నుంచి ఆదరణ కరువైంది. వారం, పది రోజుల క్రితం గరిష్ఠంగా లక్షా 2,000 రూపాయలు పలికిన వెండి రేటు.. రూ.8వేలకుపైగా తగ్గినైట్టైంది. సాధారణ కస్టమర్లు ధరలు ఎక్కువగా ఉండటంతో బంగా రం, వెండి కొనుగోళ్లకు దూరంగా ఉంటున్నారని, అందుకే డిమాండ్ పడిపోయిందని వర్తకులు చెప్తున్నారు. కాగా, ధరలు ఇలా పడిపోతున్నా వ్యాపారం సాగదని, ఎక్కడో ఓచోట ధ॑లు స్థిరంగా ఉంటేనే విక్రయాలు బాగుంటాయని వారు పేర్కొంటున్నారు. గ్లోబల్ మార్కెట్‌లోనూ గోల్డ్, సిల్వర్ రేట్లు నేలచూపుల్నే చూస్తున్నాయి. 1.90 డాలర్లు పడిపోయి ఔన్సు బంగారం ధర 2,674.40 డాలర్లుగా ఉన్నది. వెండి 31.26 డాలర్లు పలికింది. ఇక దేశీయంగా ఫ్యూచర్ మార్కెట్ విషయానికొస్తే.. డిసెంబర్ డెలివరీకిగాను పసిడి కాంట్రాక్టుల విలువ ఎంసీఎక్స్‌లో తులం రూ.76,655గా నమోదైంది.



## రీట్స్, ఇన్విట్స్‌తో రిస్క్ హెడ్జింగ్

రియల్టీ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు(రీట్స్), చిన్న, మధ్యతరహా(ఎస్ఎం) రీట్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు(ఇన్విట్స్)లను ఇంటరెస్ట్ రేట్ డెరివేటివ్స్‌గా వినియోగించుకునేందుకు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా ప్రతిపాదించింది. రిస్క్ హెడ్జింగ్‌కు వీలుగా వీటి వినియోగానికి అనుమతించాలని భావిస్తోంది. వీటికితోడు లిస్టెడ్ కంపెనీల ప్రమోటర్లకు వర్తించే నిబంధనల బాటలో స్పాన్సర్లతోపాటు.. తమ గ్రూప్‌లకు లాక్‌డ్ఇన్ రీట్స్, ఇన్విట్స్ యూనిట్ల బదిలీకి సైతం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వనుంది. తద్వారా ఆయా సంస్థలు తమ ఆర్థిక లక్ష్యాలను వీడకుండా సొంత హోల్డింగ్స్ నిర్వహణకు వీలు చిక్కనుంది. రీట్స్, ఇన్విట్స్ లెవరేజ్ మదింపులో ఫిక్స్‌డ్ డిపాజిట్లను నగదుకు సమానంగా పరిగణించేందుకు వీలు కల్పించనుంది. ఈ బాటలో రీట్, ఇన్విట్ సమీకరణకు క్రెడిట్ రేటింగ్ అవసరాలు, ఆయా సంస్థల బోర్డులలో ఖాళీలకు సభ్యుల ఎంపిక గడువు, ఆస్తుల మూలాల విస్తరణ తదితర అంశాలపై మార్గదర్శకాలకు తెరతీయాలని ప్రతిపాదించింది. ఇక మరోవైపు రీట్స్‌ను లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసేందుకు అనుమతించేలా ప్రతిపాదించింది. ఇన్వెస్టర్ల పరిరక్షణతోపాటు రీట్స్, ఇన్విట్స్ సులభతర వ్యాపార నిర్వహణకు వీలైన చర్యలకు తెరతీయాలని సెబీ తాజా ప్రతిపాదనలలో అభిప్రాయపడింది.

# జెట్ ఎయిర్‌వేస్ కథ కంచికి

## ఆస్తుల్ని అమ్మేయాలంటూ సుప్రీం కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ: జెట్ ఎయిర్‌వేస్ దివాలా కథ కీలక మలుపు తిరిగింది. పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన ఈ ఎయిర్‌లైన్ ఆస్తుల్ని అమ్మేయాలంటూ గురువారం సుప్రీం కోర్టు ఆదేశించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ద్వారా లభిస్తున్న విశేషాధికారాలను ఉపయోగిస్తూ అత్యున్నత న్యాయస్థానం ఈ తీర్పునిచ్చింది. ఫలితంగా ఈ కేసులో నేషనల్ కంపెనీ లా అప్పీలెట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) ఆదేశాలను పక్కనపెడుతూ జెట్ ఎయిర్‌వేస్ దివాలా ప్రక్రియకు సుప్రీం ముగింపు పలికినైట్టైంది. ఇక ఈ వ్యవహారంలో జెట్ ఎయిర్‌వేస్ అధినేత నరేష్ గోయల్ జైలుపాలైన విషయం తెలిసిందే.

ఒకప్పుడు దేశీయ అతిపెద్ద ప్రైవేట్‌రంగ విమానయాన సంస్థగా వెలుగొందిన జెట్ ఎయిర్‌వేస్‌ను 2010 చివరి నుంచి ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. మితిమీరిన రుణ భారం (రూ.7,500 కోట్లు), పెరిగిన నిర్వహణ వ్యయం, ప్రత్యర్థి సంస్థల నుంచి పోటీ తీవ్రతరం నేపథ్యంలో జెట్ విమానయాన కార్యకలాపాలు 2019 ఏప్రిల్‌లో నిలిచిపోయాయి. ఉద్యోగులకు జీతాలివ్వలేక, తెచ్చిన అప్పుల్ని తిరిగి చెల్లించలేక యాజమాన్యం చేతులెత్తేసింది. ఈ క్రమంలోనే బకాయిల వసూళ్లలో భాగంగా ఎస్బీఐ నేతృత్వంలోని రుణదాతలు దివాలా ప్రక్రియ కోసం ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించారు. దీంతో జెట్‌ను టేకోవర్ చేసేందుకు బ్రిటన్‌కు చెందిన కల్రాక్ క్యాపిటల్, యూఏఈకి చెందిన మురారీ లాల్ జలాన్ కన్సార్టియం ముందుకొచ్చింది. ఈ కన్సార్టియం ప్రతిపాదించిన పునరుద్ధరణ ప్రణాళికకు 2021లో ఎన్‌సీఎల్‌టీ ఆమోదం లభించింది. దీని ప్రకారం తొలుత రూ.350 కోట్లు, ఆ తర్వాత రూ.4,783 కోట్లను కన్సార్టియం చెల్లించాలి. అయితే కన్సార్టియం విఫలమైంది. తదనంతరం ఈ వ్యవహారం ఎన్‌సీఎల్ఏటీలోకి వెళ్లగా, అక్కడ ఎలాంటి చెల్లింపులు చేయకుండానే జలాన్-కల్రాన్ కన్సార్టియంకు జెట్ ఎయిర్‌వేస్ యాజమాన్య హక్కుల బదిలీకి వీలు కల్పిస్తూ ఆదేశాలు వచ్చాయి. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిన రుణదాతలు సుప్రీం కోర్టు గడప తొక్కాయి. ఈ నేపథ్యంలోనే ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పర్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఎన్‌సీఎల్ఏటీ ఆదేశాలను తోసిపుచ్చుతూ పైవిధంగా తీర్పునిచ్చింది. ఇక జెట్‌ను దక్కించుకునే ప్రక్రియలో భాగంగా కన్సార్టియం చెల్లించిన రూ.200 కోట్లనూ జప్తు చేయాల్సిందిగా సుప్రీం ఆదేశించింది. ఇందులో బ్యాంకులు రూ.150 కోట్లను పర్ఫార్మెన్స్ బ్యాంక్ గ్యారంటీగా అందుకోవచ్చని కూడా చెప్పింది.



## మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లు!?



ఒకప్పటితో పోల్చి చూస్తే ఇప్పుడు క్రికెట్లో ఎన్నో రకాల మార్పులు వచ్చాయి అన్న విషయం తెలిసిందే. క్రికెట్లో అధునాతన టెక్నాలజీని అందుబాటులో రావడంతో ఆ టెక్నాలజీని ఉపయోగించుకుని మరింత ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోగలుగుతున్నారు.అదే సమయంలో ఆటగాళ్ల విషయంలో ఎప్పటికప్పుడు కఠినమైన రూల్స్ కూడా తీసుకురావడం చేస్తూ ఉంటుంది ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రస్తుతం వరల్డ్ క్రికెట్లో ఒక సరికొత్త ట్రెండ్ కొనసాగుతోంది. ఏకంగా ప్రతి దేశానికి చెందిన క్రికెట్ బోర్డు తమ దేశంలో మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లను నియమిస్తుంది. ఒకప్పటిలా మూడు ఫార్మాట్లకు కలిపి ఒకే కెప్టెన్ ఒకే కోచ్ ఉండడం అస్సలు ఎక్కడ చూడలేకపోతున్నాము. అన్ని దేశాల క్రికెట్ జట్లకు కూడా మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లు ముగ్గురు ప్రత్యేకమైన హెడ్ కోచ్ కూడా ఉండడం జరుగుతూ ఉంది. అయితే టీమిండియా మాత్రం ఇలాంటి ధోరణికి ఇప్పుడిప్పుడే అలవాటు పడుతుంది. మొన్నటికి మొన్నటి టి20 ఫార్మాట్ కు సూర్య కుమార్ యాదవ్ ను.. టెస్ట్ వన్డే ఫార్మాట్లకు రోహిత్ శర్మని కెప్టెన్ గా కొనసాగించింది. అయితే మూడు ఫార్మాట్లకు ఒకే హెడ్ కోచ్ ఉండేలా చూసుకుంది. కానీ ఇప్పుడు బీసీసీఐ ఈ విషయంలో సంచలన నిర్ణయం తీసుకుంది అన్నది తెలుస్తుంది. వేర్వేరు ఫార్మాట్లకు వేర్వేరు హెడ్ కోచ్లను నియమించాలని బిసిసిఐ ఆలోచనలు ఉందట. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా భారత్ ఓడి పోతే టెస్టులకు టి20 లకు వన్డేలకు వేరువేరుగా హెడ్ కోచ్లను నియమించాలని భావిస్తున్నట్లు ఒకటాక్ ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. కాగా భారత క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు వైట్ బాల్ రెడ్ బాల్ జట్లకు బీసీసీఐ వేరువేరు ప్రత్యేకమైన హెడ్ కోచ్ లను ఎన్నడూ నియమించలేదు అని చెప్పాలి. మరి ఇప్పుడు ఏం జరగబోతుందో చూడాలి.

# రెండో టీ20లో తుదిజట్టులో మార్పులు



**ద**క్షిణాఫ్రికాతో జరుగుతున్న నాలుగు టీ20ల సిరీస్‌ను భారత్ ఘనంగా బోణీ కొట్టింది. దర్బన్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో టీమిండియా 61 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆల్‌రౌండ్ షోతో సత్తాచాటి సఫారీలను చిత్తు చేసింది. అదే జోరులో సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా ఆదివారం జరగనున్న రెండో టీ20లోనూ గెలవాలని టీమిండియా పట్టుదలతో సిద్ధమవుతోంది. మరోవైపు రేపటి మ్యాచ్‌లో గెలిచి భారత్ ఆధిక్యాన్ని 1-1తో సమం చేయాలని సౌతాఫ్రికా ఉవ్విళ్లూరుతోంది. భారత కాలమాన ప్రకారం ఆదివారం రాత్రి 7.30 గంటలకు మ్యాచ్ ఆరంభం కానుంది. అయితే రెండో టీ20లో తుదిజట్టులో మార్పులు చేయాలని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ వీవీఎస్ లక్ష్మణ్ భావిస్తున్నారు. విన్నింగ్ కాంబినేషన్ మార్చడానికి ఇష్టం లేకపోయినా యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని చూస్తున్నారు. ఈ క్రమంలో కేకేఆర్ రిటైన్డ్ ప్లేయర్, ఆల్‌రౌండర్ రమన్‌దీప్ సింగ్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయనున్నాడు. స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ స్థానంలో అతను జట్టులోకి రానున్నాడు. తొలి టీ20లో భారత్ 202 పరుగులు భారీ స్కోరు చేసినప్పటికీ చివరి 6 ఓవర్లలో40 పరుగులే చేసింది. పేస్‌తో పాటు హార్డ్ హిట్టర్ రమన్‌దీప్ జట్టులో ఉంటే భారత్ మరింత భారీ స్కోరు చేయగలదని టీమిండియా మేనేజ్మెంట్ భావిస్తోంది. అంతేగాక తొలి టీ20లో అక్షర్ పటేల్‌ను బౌలింగ్ పరంగా సూర్య ఎక్కువగా ఉపయోగించలేదు. ఒక్క ఓవర్ మాత్రమే బౌలింగ్ ఇచ్చాడు. వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్‌తో స్పిన్ బౌలింగ్ బలంగా ఉండటంతో రమన్‌దీప్‌కు అవకాశం ఇవ్వాలని చూస్తున్నారు. రమన్‌దీప్ బ్యాటింగ్, బౌలింగ్‌తో పాటు అద్భుతమైన ఫీల్డర్. కాగా, భారత్ - దక్షిణాఫ్రికా ఇప్పటివరకు 28 మ్యాచ్‌లు ఆడగా టీమిండియా 16 మ్యాచ్‌ల్లో, సఫారీలు 11 పోరుల్లో గెలిచాయి. అయితే సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో భారత్‌పై దక్షిణాఫ్రికాదే పైచేయి.

**సౌతాఫ్రికాతో తొలి టీ20కి భారత తుది జట్టు (అంచనా)**

అభిషేక్ శర్మ, సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, రింకూ సింగ్, హార్దిక్ పాండ్య, రమన్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, అవేశ్ ఖాన్.

**భారత జట్టు:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్, రింకూ సింగ్, తిలక్ వర్మ, జితేశ్ శర్మ, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, రమన్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, విజయ్‌కుమార్ వైశాక్, అవేశ్ ఖాన్, యశ్ దయాల్.

## శ్రీలంకతో టీ20 సిరీస్‌కు అభిషేక్‌కు దక్కని చోటు



ఐపీఎల్-2024లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున విధ్వంసానికి కేరాఫ్ అడ్రస్‌గా మారాడు అభిషేక్ శర్మ. యువరాజ్ సింగ్ ప్రియ శిష్యుడిగా అంచనాలకు మించి రాణించాడు. ఎస్ఆర్‌హెచ్ ఫైనల్స్‌కు చేర్చడంలో కీలకపాత్ర పోషించాడు. మగధీర సినిమాలో హీరో ఎలివేషన్‌లా.. 30 బంతులకు మించి ఆడకుండా ప్రత్యర్థి పతానాన్ని శాసించాడు. అదే జోరులో టీమిండియాలో చోటు సంపాదించాడు. జింబాబ్వే పర్యటనకు ఎంపికయ్యాడు. అయితే అరంగేట్రంలో డకౌటయ్యాడు. కానీ తర్వాతి మ్యాచ్‌లో సెంచరీతో కదం తొక్కాడు. కానీ ఆ తర్వాత అభిషేక్ రాణించలేకపోతున్నాడు. అనంతరం ఆరు మ్యాచ్‌ల్లో అతడు సాధించిన అత్యధిక స్కోరు 16 మాత్రమే. రెండు సార్లు సింగిల్ డిజిట్‌కే పరిమతమయ్యాడు. అయితే టీమిండియా కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు అందుకున్న అనంతరం అభిషేక్‌కు శ్రీలంకతో టీ20 సిరీస్‌కు చోటు దక్కలేదు. అయితే వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు భారత్ గురిపెట్టడంతో యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్ రెడ్ బాల్ క్రికెట్‌కు పరిమితమయ్యారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ సిరీస్‌కు చోటు దక్కించుకున్నాడు. కానీ అదే తడబాటు. మూడు మ్యాచ్‌ల్లో దాదాపు 12 సగటుతో 35 పరుగులే చేశాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో అయినా తిరిగి గాడినపడతానుకుంటే మళ్లీ పేలవమైన ప్రదర్శన చేశాడు. ఏడు పరుగులకు పెవిలియన్ బాట పట్టాడు. టీ20 వరల్డ్ కప్ -2024 అనంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. దీంతో దశాబ్ద కాలం తర్వాత భారత జట్టులో ఓపెనర్ స్థానం ఖాళీ అయ్యింది. ఈ స్థానంలో 24 ఏళ్ల అభిషేక్ శర్మ కుదురుకుంటే భారత క్రికెట్ భవిష్యత్‌కు కూడా ఢోకా ఉండదని సెలక్టర్లు, బీసీసీఐ భావించి వరుస అవకాశాలు ఇస్తున్నారు. కానీ అభిషేక్ చేజేతులా సువర్ణ అవకాశాల్ని నేలపాలు చేసుకుంటున్నాడు.

## గంభీర్‌పై బీసీసీఐకి ఫిర్యాదు చేసిన ప్లేయర్లు!



టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్‌కు మరో సమస్య ఎదురైంది. భారత జట్టులో కొందరు ఆటగాళ్లు గౌతమ్ గంభీర్ అభిప్రాయాలు, వ్యూహాలతో ఏకీభవించట్లేదు. ఈ విషయంపై బీసీసీఐకి ఫిర్యాదు కూడా వెళ్లింది. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోరపరాజయానికి గంభీర్‌ను బాధ్యుడిని చేస్తున్న తరుణంలో.. ఈ కొత్త అలజడి అతని కోచ్ పదవికే ఎసరు పెట్టేలా ఉంది. భారత జట్టుకు వైట్ బాల్-రెడ్ బాల్‌కు వేర్వేరుగా కోచ్‌లను నియమించే యోచనలో బీసీసీఐ ఉంది. 91 ఏళ్ల భారత క్రికెట్ చరిత్రలో స్వదేశంలో మూడు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమిండియా వైట్ వాష్‌కు గురైన సంగతి తెలిసిందే. కివీస్‌తో టెస్టు సిరీస్‌ను 0-3తో కోల్పోయి ఈ అపకీర్తి మూటగట్టుకుంది. ఈ ఘోర పరాభవంపై బీసీసీఐ సుదీర్ఘంగా ఆరు గంటల పాటు సమీక్ష నిర్వహించింది. కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గంభీర్, సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అగార్కర్‌ను బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా ప్రశ్నలు సంధించారు. రెండో టెస్టులో విఫలమైనప్పటికీ మూడో టెస్టులోనూ స్పిన్ పిచ్‌ను ఎందుకు సిద్ధం చేశారు? ఆ మ్యాచ్‌లో బుమ్రాను ఎందుకు తప్పించారు? ఇక ఆస్ట్రేలియా పర్యటనకు ప్రణాళికలు ఏంటి? అని గంభీర్-రోహిత్‌ను బీసీసీఐ ప్రశ్నించింది. అయితే సమీక్షతో సంబంధం లేకుండా గంభీర్‌పై బీసీసీఐకి భారత జట్టులోని కీలక ఆటగాళ్లు ఫిర్యాదు చేశారని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి.

## ఆస్ట్రేలియా చేతిలో భారత్‌కు మరో ఓటమి!



ఆస్ట్రేలియా పర్యటనను భారత్-ఏ జట్టు పేలవంగా ముగించింది. మెల్‌బోర్న్ వేదికగా జరిగిన రెండో అనధికారిక టెస్టులోనూ ఓటమిపాలైంది. ఆరు వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. 168 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా నాలుగు వికెట్లు కోల్పోయి 47.5 ఓవర్లలో ఛేదించింది. సామ్ కొనస్టాస్ (73 నాటౌట్‌బీ 128 బంతుల్లో, 7 ఫోర్లు, 1 సిక్సర్), వెబ్‌స్టర్ (46 నాటౌట్‌బీ 66 బంతుల్లో, 6 ఫోర్లు) సత్తాచాటారు. భారత బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ రెండు వికెట్లు, ముకేశ్ కుమార్, తనుష్ కొటియన్ తలో వికెట్ తీశారు. అయితే ఛేదనలో ఆస్ట్రేలియా తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు కోల్పోయింది. మార్కస్ హారిస్, కామెరూన్ బెన్‌క్రాఫ్ట్‌లను ప్రసిధ్ కృష్ణ గోల్డెన్ డకౌట్ చేశాడు. కొద్దిసేపటికి ముకేశ్, తనుష్ కూడా వికెట్లు పడగొట్టడంతో ఆసీస్ 73 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. అయితే ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన వెబ్‌స్టర్‌తో కలిసి సామ్ ఇన్నింగ్స్ చక్కదిద్దారు. వీరిద్దరు సాధికారికంగా ఆడుతూ ఆసీస్‌ను విజయతీరాలకు చేర్చారు. అంతకుముందు 73/5 ఇవాళ ఆటను ఆరంభించిన భారత్-ఏ జట్టు 77.5 ఓవర్లలో 229 పరుగులు చేసింది. ధ్రువ్ జురెల్ (68బీ 122 బంతుల్లో, 5 ఫోర్లు) మరోసారి జట్టును ఆదుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో అర్ధశతకంతో సత్తాచాటాడు. తనుష్ కొటియన్ (44బీ 84 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్), ప్రసిధ్ కృష్ణ (29బీ 43 బంతుల్లో, 5 ఫోర్లు) కీలక పరుగులు చేశారు. కాగా, భారత్-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 161 పరుగులకే కుప్పకూలింది.

GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

## కలిసొచ్చే పార్టీలతో దోస్తీకి సిద్ధం



**చెన్నై, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర అసెంబ్లీకి 2026లో జరుగనున్న ఎన్నికల్లో భావసారూప్యత కలిగిన పార్టీలతో చేతులు కలిపేందుకు తమిళగ వెట్రి కళగం (టీవీకే) సిద్ధమైంది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత విజయ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అగ్రనటుడిగా రాణిస్తున్న విజయ్ ప్రారంభించిన టీవీకే తొలి మహానాడు ఇటీవల విల్లుపురం జిల్లా విక్రవాండిలో విజయవంతంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ మహానాడులో రాష్ట్రంలో అధికారంలో ఉన్న డీఎంకే, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి లను విజయ్ తీవ్రంగా విమర్శించారు. దానికి ఈ రెండు పార్టీల నేతలు ఖండించారు. ఈ నేపథ్యంలో 2026లో రాష్ట్ర అసెంబ్లీకి జరుగబోయే ఎన్నికలకు అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకే సహా అన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఎన్నికలకు 15 నెలల గడువున్నప్పటికీ, కూటమిపై దృష్టి సారించిన పార్టీలు ప్రజాదరణ పొందిన పార్టీలతో పొత్తు కుదుర్చుకొనే ప్రయత్నాల్లో దిగాయి. పార్టీ తొలి మహానాడులో ప్రసంగించిన విజయ్.. అసెంబ్లీ ఎన్నికల్లో తమ నాయకత్వాన్ని అంగీకరించే పార్టీలతో దోస్తీ కడతానని వెల్లడించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా అధికారంలో కూడా మిత్రపక్షాలకు భాగస్వామ్యం కల్పిస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో విజయ్‌తో పొత్తు కుదుర్చుకొనేందుకు కొన్ని పార్టీలు నిర్ణయం తీసుకున్నప్పటికీ, దీనిపై బహిరంగ ప్రకటన చేయలేదు. ఇదిలా ఉండగా, టీవీకే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర పార్టీల నాయకత్వం కింద పనిచేసేందుకు ఇష్టపడదని, తమ సిద్ధాంతాలకు కట్టుబడి తమ నాయకత్వాన్ని అంగీకరించే పార్టీలతోనే విజయ్ పొత్తు కుదుర్చుకుంటారని టీవీకే సీనియర్లు చెబుతున్నారు.

## నామినేటెడ్ రెండో జాబితా విడుదల

### బీసీలకు అగ్ర తాంబూలం

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** నామినేటెడ్ పదవుల రెండో జాబితా విడుదలైంది. శనివారం ఉదయం నామినేటెడ్ పదవుల సెకెండ్ జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం 59 మందితో నామినేటెడ్ పోస్టులను విడుదల చేస్తూ కూటమి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. నామినేటెడ్ పదవుల జాబితాలో బీసీలకు అగ్రతాంబూలం అందింది. అలాగే పార్టీ కోసం పని చేసిన వారికి గుర్తింపు లభించింది. గత ఎన్నికలలో సీట్లను త్యాగం చేసిన వారికీ ఈ జాబితాలో ప్రాధాన్యత లభించింది. టీడీపీ నుంచి పట్టాభి , ఉండవల్లి శ్రీదేవి, జనసేన నుంచి చిల్లపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి సుబ్బారాయుడులకు కార్పొరేషన్ చైర్మన్ పదవులు వరించాయి. డూండీ రాకేష్ ఆర్యవైశ్య కార్పొరేషన్‌గా నియమితులయ్యారు. అలాగే బీజేపీ నుంచి మట్టా ప్రసాద్‌కు మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌ను కేటాయించింది. అలాగే గండి బాబ్జి, గొట్టిముక్కల రఘురామరాజు, ఆనం వెంకటరమణారెడ్డి, విజయకృష్ణ రంగారావు, కిడారి శ్రావణ్, చాగంటి కోటేశ్వరరావులకు కూడా కార్పొరేషన్ పదవులు వరించాయి.

## నాలుగు నెలల్లోనే సీ ప్లేన్ సేవలు

### కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** మరో 3-4నెలల్లో ఏపీలో సీ ప్లేన్ సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. సీ ప్లేన్ కార్యక్రమం షో ఆఫ్ ప్రోగ్రామ్ లా కాకుండా అందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు. సామాన్యులకు అందుబాటు ధరల్లో సీ ప్లేన్ ప్రయాణం తీసుకురావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను ఓ సవాల్ గా తీసుకున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల వారూ సీ ప్లేన్ ప్రయాణం వినియోగించేలా ధరలు ఉంటాయని తెలిపారు. ఇందుకనుగుణంగా నిర్వాహకలకు తగు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. ఏపీలో 4 రూట్లలో సీ ప్లేన్ ప్రయాణం ప్రతిపాదనలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వైబులిటీ గ్యాప్ ని ఫిల్ చేసేందుకు ఉదన్, టూరిజం శాఖలతో సమన్వయ పరుచుకుంటున్నామన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా సీ ప్లేన్ ధరలు ఉంటాయని స్పష్టం చేశారు. పర్యాటక రంగం కూడా గణనీయంగా అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా సీ ప్లేన్ పట్ల సానుకూలంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. సీ ప్లెయిన్స్ ఆపరేటింగ్‌కి కేవలం రెండు కిలోమీటర్ల వాటర్ ఉంటే సరిపోతుందన్నారు. ఎయిర్ పోర్ట్స్ లేని ప్రాంతంలో సీ ప్లేన్స్ బాగా ఉపయోగపడతాయని కామెంట్స్ చేశారు.

## 11,13 తేదీల్లో కుండపోత వర్షాలు

**(క్రైమ్ మిర్రర్):** బంగాళాఖాతంలో రెండు రోజుల్లో అల్ప పీడనం ఏర్పడనుందని వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారు. ఈ అల్ప పీడనం వాయుగుండంగా మారే అవకాశాలుండటంతో రాష్ట్రంలో పలు చోట్ల చెదురుమదురుగా వర్షాలు కురుస్తాయన్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 11, 13 తేదీల్లో రాజధాని నగరం చెన్నైలో పలు చోట్ల కుండపోత వర్షం కురిసే అవకాశముందని తెలిపారు. ఇక ఈశాన్య బంగళాఖాతంలో ఏర్పడనున్న అల్ప పీడనం రెండరోజుల్లో పడమటి దిశగా శ్రీలంక తీరం వైపు నెమ్మదిగా కదులుతుందని తెలిపారు. ఈశాన్య అరేబియా సముద్రం పరిసర ప్రాంతాల్లో లక్షద్వీపాల్లో ఉపరితల ఆవర్తనం నెలకొనడటంతో కన్నియాకుమారి, తిరునల్వేలి, తూత్తుకుడి జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ నెల 10న కడలూరు, మైలాడుదురై, నాగపట్టినం, తంజావూరు, తిరువారూరు, పుదుకోట జిల్లాల్లో భారీగా వర్షాలు కురుస్తాయన్నారు. ఈ నెల 11, 13 తేదీల్లో చెన్నై, చెంగల్పట్టు కాంచీపురం, తిరువళ్లూరు, రామనాథపురం, పుదుకోట, తంజావూరు, తిరువారూరు, నాగపట్టినం, మైలాడుదుర్రై, కడలూరు, విల్లుపురం జిల్లాల్లో, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాలలోనూ పలుచోట్ల కుండపోతగా వర్షాలు కురుస్తాయన్నారు. ఈ నెల 12న కన్నియాకుమారి, తిరునల్వేలి, తూత్తుకుడి, తెన్‌కాశి, విరుదునగర్, మదురై, శివగంగ, రామనాథపురం, తంజావూరు, తిరువారూరు, నాగపట్టినం, కడలూరు, మైలాడుదుర్రై తదితర జిల్లాల్లో చెదురుముదురుగా వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పారు.

## అసెంబ్లీకి హాజరు కావాలి..లేదా రాజీనామా చేయండి

### జగన్‌ను డిమాండ్ చేసిన కాంగ్రెస్ ప్రతినిధి తులసిరెడ్డి

**కడప, (క్రైమ్ మిర్రర్):** జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి హాజరు కావాలి లేదా రాజీనామా అన్నా చేయాలని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి అధ్యక్షుడు, పులివెందుల శాసనసభ్యుడు జగన్ రెడ్డి, ఆ పార్టీ శాసన సభ్యులు ఈ నెల 11వ తేదీ నుంచి జరగబోవు అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలకు హాజరు కాకూడదని, బహిష్కరించాలని నిర్ణయించడం శోచనీయం, దురదృష్టకరమని అన్నారు. ఈ చర్య ప్రజాస్వామ్య దేవాలయం అయిన అసెంబ్లీని అవమాన పరచడమే అవుతుందన్నారు. రాష్ట్రప్రజలకు, పులివెందుల, తదితర అసెంబ్లీల ప్రజలకు అన్యాయం, మోసం చేయదం అవుతుందన్నారు. సూపర్ 6 హామీల అమలు, ఉచిత ఇసుక, బెల్టు షాపులు, శాంతి భద్రతలు, డయేరియా ఇలా అనేక సమస్యలు ఉన్నాయి. వీటిమీద అసెంబ్లీలో చర్చించకుండా పారిపోవడం సిగ్గుచేటు. ఇది పిరికిపంద చర్య అన్నారు. సెల్ఫ్ గోల్ కొట్టుకోవడమే ఇది అన్నారు. ప్రతిపక్ష హోదా ఇవ్వని కారణంగా హాజరు కావడం లేదని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. తాటిచెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ గడ్డికోసం అన్నట్లుంది ఆయన తెలిపారు.

# పితృస్వామ్యం ఉందని నిందించొద్దు

### అలా అయితే ఇందిర ప్రధాని ఎలా అయ్యారు

### కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్




**బెంగళూరు, (క్రైమ్ మిర్రర్):** పితృస్వామ్యం ఉందని నిందించొద్దని, అలా అయితే ఇందిర ప్రధాని ఎలా అయ్యారని మహిళా సాధికారత, పితృస్వామ్యంపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పితృస్వామ్యం మహిళ ఎదుగుదలను అడ్డుకుంటే ఇందిరా గాంధీ ఏ విధంగా ప్రధానమంత్రి అయ్యారని ప్రశ్నించారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో సమానత్వం ఉందని స్త్రీ, పురుష వివక్షత లేదన్నారు. మహిళా సాధికారతపై అడిగిన ప్రశ్నపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. 'భారత్‌లో మహిళల ఎదుగుదలను పితృస్వామ్యం అడ్డుకుంటే.. మరి ఇందిరాగాంధీ ప్రధాని ఎలా అయ్యారు..? ఇలాంటివి విని మోసపోకండి. మీ కోసం మీరు నిలబడి, తర్కయుక్తంగా మాట్లాడితే. ఏ పితృస్వామ్యం మిమ్మల్ని, మీ ఎదుగుదలను అడ్డుకోలేదు' అని సీతారామన్ పేర్కొన్నారు. అయితే.. మహిళలకు తగిన సౌకర్యాలు కల్పించడం లేదని, దీని కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఆవిష్కర్తలకు ఉన్న అవకాశాలపై అడిగిన ప్రశ్నకు ఆమె బదులిచ్చారు. 'ప్రధాని మోదీ ఆవిష్కర్తలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించారు. కొత్త ఆవిష్కరణల కోసం కేంద్రం కృషి చేస్తోంది. అది మాత్రమే కాకుండా ఆవిష్కరణలకు తగిన మార్కెట్లను కనుగొనేందుకు కృషి చేస్తోంది' అని తెలిపారు. మొత్తం ప్రభుత్వ కొనుగోళ్లలో 40 శాతం ఎమ్ఎస్ఎమ్ఈల నుంచే వస్తున్నాయని వెల్లడించారు. దీనివల్లే 2 లక్షల స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయని.. అందులో 130 యూనికార్న్‌లుగా అవతరించాయని అన్నారు.

# తిరుమలలో వైభవంగా పుష్పయాగం

### పలురకాల పుష్పాలతో స్వామికి అభిషేకం



తిరుమల,నవంబర్9(ఆర్ఎన్ఎ): పవిత్ర కార్తికమాసంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని తిరుమల శ్రీవారి ఆలయంలో పుష్పయాగాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. సువాసనలు వెదజల్లే 17 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారికి వేడుకగా పుష్పార్చన నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాభరణాలతో అలంకరించి వేదమంత్రాల నడుమ పుష్ప కైంకర్యం నిర్వహించారు. చామంతి, సంపంగి, నూరు వరహాలు, రోజా, గన్నేరు, మ్లలె, కనకాంబరం, తామర, కలువ, మొగలిరేకులు, మానసంపంగి పుష్పాలు, తులసి, మరువం, దవణం, బిల్వం, పన్నీరు, కదిరిపచ్చ పత్రాలతో స్వామి, అమ్మవార్లను అర్చించారు. వేదపండితులు వేదాలను పఠించారు. పుష్పయాగానికి మొత్తం 9 టన్నుల పుష్పాలు, పత్రాలను దాతలు అందించారు. పుష్పాలకు అధిపతి అయిన దేవుడు పుల్లుడిని ఆవాహన చేసి 20 సార్లు వివిధ రకాల పుష్పాలతో అర్చించారు. ఉత్సవమూర్తుల నిలువెత్తు వరకు ఉండేలా పుష్ప నివేదన. పుష్పయాగానికి మొత్తం 9 టన్నుల పుష్పాలు, పత్రాలను దాతలు అందించారు. శ్రీవారి పుష్పయాగాన్ని ఘనంగా నిర్వహించేందుకు దాతల నుంచి పుష్పాలు సేకరించేందుకు కృషి చేసిన టీటీడీ ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులును ఆలయ అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణలు పాల్గొన్నారు.

## ఆందోళన కలిగిస్తున్న వరుస అత్యాచార ఘటనలు

### ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలో మరో ఘటన

### బాలికపై లైంగిక దాడి..ఆస్పత్రిలో చికిత్స

**ఒంగోలు, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరస అత్యాచార, హత్యాచార ఘటనలు కలకలం రేపుతున్నాయి. గడిచిన రెండు నెలలు వ్యవధిలోనే మహిళలు, చిన్నారులపై పదుల సంఖ్యలో లైంగిక దాడులు జరిగాయి. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత ఘటనలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆడవారిపై అఘాయిత్యాలకు తెగబడితే ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా కఠిన శిక్షలు విధిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం స్వయంగా ప్రకటన చేశారు. ఈ మేరకు కఠిన చర్యలు సైతం తీసుకుంటున్నారు. అయినప్పటికీ వారానికో ఘటన వెలుగు చూస్తూ ఆందోళనకు గురి చేస్తోంది. అత్యాచారాలకు పాల్పడుతూ కామాంధులు పోలీసులకే సవాల్ విసురుతున్నారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై మూడ్రోజుల క్రితం లైంగిక దాడి జరిగింది. ప్రస్తుతం చిన్నారి ఒంగోలు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. అయితే బాలిక ఇప్పుడు మాట్లాడలేని పరిస్థితిలో ఉంది. ఘటనపై చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల ఫిర్యాదులో పాఠశాల ఉపాధ్యాయుడిపై చిన్నారి తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు బాధిత కుటుంబాన్ని ఒంగోలు రిమ్స్ ఆస్పత్రి వద్దకు చేరుకుని మాజీ మంత్రి ఆదిమూలపు సురేశ్ పరామర్శించారు. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. లైంగిక దాడి జరిగి మూడ్రోజులు గడిచినా ఇంతవరకూ కేసు నమోదు కాకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వైద్యవృత్తిని చాలెంజ్‌గా తీసుకోవాలి

### కేంద్రమంత్రి పెమ్మసాని

**మంగళగిరి, (క్రైమ్ మిర్రర్):** అత్యున్నత స్థాయికి చేరిన వారిలో ఎక్కువ మంది డాక్టర్లుగా కెరియర్ ప్రారంభించిన వారున్నారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మంగళగిరి ఎన్నారై మెడికల్ కళాశాల విద్యార్థులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని శనివారం పాల్గొని మాట్లాడారు. నేడు ఎన్నో ప్రమాదకర రోగాలు ప్రజలను పీడిస్తున్నాయని, వాటిని అధిగమించడాన్ని ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని సూచించారు. జీవితంలో ఫెయిల్యూర్ అనేది మనల్ని బలోపేతం చేసేలా ఉండాలని, దాన్ని పాజిటివ్ గా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు టైమ్ మేనేజ్మెంట్ చాలా ముఖ్యమని, టైమ్ ని మనం మేనేజ్ చేయగలిగితే విజయం వరిస్తుందని, లేదంటే టైమే మనల్ని మేనేజ్ చేస్తుందని పేర్కొన్నారు. తాను తొలిసారి మెడికల్ కాలేజీలో అడుగుపెట్టినప్పుడు అది ఒక ఛాలెంజ్ గా భావించానని పెమ్మసాని గుర్తు చేసుకున్నారు. న్యూ బేసిక్ ఆఫ్ స్టడిబుల్ అవసరమని విద్యార్థులకు సూచించారు.

# ఇక భవిష్యత్ అంతా పర్యాటకానిదే

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో తొలిసారి పర్యాటకంగా 'సీ ప్లేన్' వినియోగం ఏపీ నుంచి ఆరంభం కానుంది. సీప్లేన్ పర్యాటకాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. విజయవాడలోని పున్నమిఘాట్ నుంచి శ్రీశైలం వరకు సీఎం చంద్రబాబు, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ అధికారులు ఇందులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. సాంకేతికత చాలా వేగంగా పెరుగుతోందని. దానిని పూర్తిగా వినియోగించుకోవాలి. ఐటీ అంటే ఆనాడు ఎగతాళి చేశారు. ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ చూసినా మనవాళ్లే ఉన్నారు. అనునిత్యం కొత్త ఆలోచనలు చేయాలి. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలే కాకుండా సీప్లేన్ ద్వారా రవాణా సౌకర్యం లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసమైన వ్యవస్థను బాగుచేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం. ఎంత త్వరగా అనుకున్న ప్రగతిని సాధించాలనేదే ఆలోచిస్తున్నాం. గాడితప్పిన పరిపాలనను సరిచేయడమే నా లక్ష్యం. సీప్లేన్ ప్రయాణం.. వినూత్న అవకాశమిది. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలి. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని గుర్తు చేశారు. ఏపీలోని రోడ్లను చూసి అవహేళన చేశారు. పోగొట్టిన బ్రాండ్‌ను తిరిగి తీసుకొచ్చే బాధ్యత తీసుకున్నాం. ప్రజలు గెలవాలి.. ఎన్డీయేకు ఓటేయాలని నేను, పవన్, నరేంద్ర మోదీ కోరాం. ఏపీ ప్రజలు గెలిచారు.. మన రాష్ట్రాన్ని నిలబెట్టారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రజలు ఆక్సిజన్ ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు.తక్కువ సమయంలోనే అత్యున్నత స్థానానికి ఎదిగిన వ్యక్తి రామ్మోహన్ నాయుడు అని కేంద్ర మంత్రివర్గంలో అత్యంత యువకుడాయన అని కొనియాడారు. తరవాతముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైలం చేరుకున్నారు. సీ ప్లెయిన్‌లో విజయవాడ నుంచి బయలు దేరిన ఆయన 45 నిమిషాల్లో శ్రీశైలం చేరుకున్నారు. పాతాళగంగ నుంచి రోప్‌వే ద్వారా ముఖ్యమంత్రి కొండపైకి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎంకు అధికారులు, నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీశైలం చేరుకున్న సీఎంకు అర్చకులు, దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శించుకున్నారు. సీఎం వెంట కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు, మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి ఉన్నారు. ఉదయం విజయవాడలో సీ ప్లెయిన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. డెమో ప్రారంభం అనంతరం చంద్రబాబు, రామ్మోహన్ నాయుడు, కందుల దుర్గేష్, బీసీ జనార్దన్ రెడ్డి విజయవాడ పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలం బయలుదేరి వెళ్లారు.



# ఆర్ఆర్ఆర్‌కు అరుదైన గౌరవం

'ఆర్ఆర్ఆర్' సినిమాకు అరుదైన గౌరవం లభించింది. దాదాపు 150 సంవత్సరాల చరిత్ర కలిగిన లండన్‌లోని ఐకానిక్ రాయల్ ఆల్బర్ట్ సినిమా హాల్‌లో 'ఆర్ఆర్ఆర్' చిత్రం ప్రదర్శితం కానుంది. వచ్చే ఏడాది మే 11న ఈ మూవీ స్క్రీనింగ్ ఉంటుందని 'ఆర్ఆర్ఆర్' యూనిట్ ప్రకటించింది. అలాగే ఈ కార్యక్రమంలో రాయల్ ఫిల్ హార్మోనిక్ ఆర్కెస్ట్రాతో 'ఆర్ఆర్ఆర్' చిత్ర సంగీత దర్శకుడు ఎమ్ఎమ్ కీరవాణి లైవ్ కన్సర్ట్ ఇవ్వనున్నారు. కాగా ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన 'ఆర్ఆర్ఆర్' సినిమా 2022 మార్చి 25న విడుదలై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. 95వ ఆస్కార్ అవార్డ్స్‌లో 'బెస్ట్ ఒరిజినల్ సాంగ్' విభాగంలో (నాటు నాటు పాటకు గాను) ఎమ్ఎమ్ కీరవాణి, లిరిక్ రైటర్ చంద్రబోస్ ఆస్కార్ అవార్డులు అందుకున్న సంగతి తెలిసిందే. పలు అంతర్జాతీయ, జాతీయ అవార్డులు కూడా లభించాయి. కాగా ప్రభాస్ హీరోగా రాజమౌళి దర్శకత్వం వహించిన 'బాహుబలి: ది కన్‌క్లూజన్' సినిమా ఐకానిక్ రాయల్ ఆల్బర్ట్ హాల్‌లో 2019లో ప్రదర్శితమైన విషయం తెలిసిందే.



# ఆ విషయంలో తప్పు జరిగింది

అగ్ర కథానాయిక సమంత సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుందనే విషయం తెలిసిందే. తరచు అభిమానులతో సంభాషిస్తూ వారు అడిగిన ప్రశ్నలకు నిజాయితీగా సమాధానమిస్తుంది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ వేదికగా నిర్వహించిన 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లో అభిమానులతో ముచ్చటించింది సమంత. కొన్ని సినిమాల ఎంపిక విషయంలో తాను తప్పుడు నిర్ణయాలు తీసుకున్నానని, అందుకే ఆశించిన విజయాలు దక్కలేదని చెప్పింది. ఆమె మాట్లాడుతూ 'కొంతకాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. కథల ఎంపికలో నేను చేసిన తప్పుల వల్ల విజయాలకు దూరమయ్యాను. నా ఫెయిల్యూర్స్‌ను మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నా. కొన్ని చిత్రాల్లో నా బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వలేకపోయాననే బాధ కూడా ఉంది. అపజయాల నుంచి పాఠాలు నేర్చుకున్నా. ఇక నుంచి ప్రతీ సినిమాను ఓ సవాలుగా స్వీకరిస్తా. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచేందుకు ప్రయత్నిస్తా' అని చెప్పింది. ఆమె నటించిన హిందీ వెబ్‌సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ' ఈ నెల 8 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది




# ఇక ఆ రోజు పండగే!

'శ్రీకాకుళంలోని కొందరు మత్స్యకారుల జీవితం, సముద్రంలో వారు ఎదుర్కొన్న సంఘటనలు దేశం మొత్తాన్ని కదిలించాయి. ఈ కథ వినగానే వెంటనే చేయాలనిపించింది. నా పాత్రలో సహజత్వం కోసం శ్రీకాకుళం వెళ్లి మత్స్యకారులతో గడిపి వారి అనుభవాలను తెలుసుకున్నా. నటుడిగా నాకు మరో స్థాయినిచ్చే చిత్రమవుతుంది' అన్నారు నాగచైతన్య. ఆయన కథానాయకుడిగా చందు మొండేటి దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ పతాకంపై బన్నీ వాసు నిర్మించిన 'తండేల్' చిత్రాన్ని ఫిబ్రవరి 7న విడుదల చేయబోతున్నారు. సాయిపల్లవి కథానాయికగా నటించింది. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాగచైతన్య మాట్లాడుతూ 'రిలీజ్ డేట్‌పై నేను చాలా సంతోషంగా ఉన్నా. ఇలాంటి సినిమాను ఎప్పుడు విడుదల చేసినా ఆ రోజు పండగలాగే ఉంటుంది. అంత గొప్ప కథతో ఈ సినిమా తెరకెక్కింది' అన్నారు. చిత్ర సమర్పకుడు అల్లు అరవింద్ మాట్లాడుతూ 'పర్‌ఫెక్ట్ డేట్‌కు సినిమాను ప్రేక్షకుల ముందుకుతీసుకురావడం ఆనందంగా ఉంది. మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. తప్పకుండా అందరికి నచ్చుతుంది' అన్నారు. ఈ సినిమాను వందకోట్ల క్లబ్‌లో చేర్చుతామని, సాయిపల్లవి..నాగచైతన్య వంటి టాలెంటెడ్ ఆర్టిస్టులు ఉన్నప్పుడు ఆ స్థాయి కలెక్షన్స్ సాధించడం పెద్ద విషయమేమీ కాదని, అక్కినేని అభిమానులందరూ కాలర్ ఎగరేసేలా సినిమా ఉంటుందని నిర్మాత బన్నీ వాసు పేర్కొన్నారు. చాలా ఎఫర్ట్స్ పెట్టి ఈ సినిమా చేశామని, మంచి కంటెంట్ ఉన్న సినిమా ఎప్పుడు వచ్చినా ప్రేక్షకులకు నచ్చుతుందని సాయిపల్లవి చెప్పింది. ఈ సినిమా విజయంపై పూర్తి నమ్మకంతో ఉన్నామని దర్శకుడు చందు మొండేటి తెలిపారు.



# రీటా టార్గెట్ ఎవరు?

'రీటా ఓ మధ్యతరగతి అమ్మాయి. చాలా ధైర్యవంతురాలు. ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఒంటరిగా ఎదుర్కొంటుంది. గన్స్‌తో పాటు ఆయుధాలను వాడటంలో మంచి ప్రావీణ్య ఉంటుంది. ఇంతకి ఆ అమ్మాయి నేపథ్యం ఏమిటి? తను పోలీసా? లేకా అండర్‌వరల్డ్ ఏజెంటా? ఈ విషయాలన్ని తెలియాలాంటే 'రివాల్వర్ రీటా' సినిమా చూడాల్సిందే అంటున్నది చిత్ర బృందం. కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రివాల్వర్ రీటా'. జేకే చంద్రు దర్శకుడు. జగదీష్ పళనిస్వామి నిర్మాత. త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా తెలుగు హక్కులను నిర్మాత రాజేష్ దండా సొంతం చేసుకున్నారు. హాస్యమూవీస్ పతాకంపై ఆయన తెలుగు రాష్ట్రాల్లో చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాలో కీర్తి సురేష్ పాత్రలో భిన్న పార్శ్వాలుంటాయని, రివాల్వర్ రీటా అసలు లక్ష్యమేమిటన్నది ఆసక్తికరంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. రాధిక శరత్‌కుమార్, రెడిన్ కింగ్స్లీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సీన్ రోల్డాన్, దర్శకత్వం: జేకే చంద్రు.



# లక్నోలో హంగామా



రామ్‌చరణ్, శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి. సంక్రాంతి కానుకగా జనవరి 10న తెలుగు, తమిళ, హిందీ భాషల్లో భారీ ఎత్తున ఈ సినిమా విడుదల కానుంది. ఇప్పటివరకూ రామ్‌చరణ్ నటించిన చిత్రాలకు పూర్తి భిన్నమైన సినిమాగా 'గేమ్‌చేంజర్' నిలుస్తుందని, నటుడిగా ఆయన్ని మరోస్థాయిలో నిలబెట్టే సినిమా అవుతుందని నిర్మాత దిల్‌రాజు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో తండ్రీకొడుకులైన అప్పన్న, రామ్‌నందన్‌లుగా రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్న విషయం తెలిసిందే. విభిన్నమైన పీరియడ్స్‌లో ఈ పాత్రలు ఉంటాయని సమాచారం. ఫ్లాష్‌బ్యాక్‌లో వచ్చే తండ్రి ఎపిసోడ్ సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని తెలుస్తున్నది. తండ్రి పాత్రకు జోడీగా అంజలి నటిస్తుండగా, కొడుకు రామ్‌నందన్‌కు జంటగా కైరా అద్వాణీ కనిపించనున్నది. ఇంకా శ్రీకాంత్, సముద్రఖని, ఎస్.ఎజె.సూర్య, సునీల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇదిలావుంటే.. నిర్మాత దిల్‌రాజు ఈ సినిమా ప్రచారాన్ని వేగవంతం చేశారు. అందులో భాగంగా ఈ నెల 9న లక్నోలో ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయనున్నారు. లక్నోలో ఇంత భారీగా టీజర్ రిలీజ్ చేస్తున్న తొలి సినిమా ఇదే కావడం విశేషం.

# సరిపడా నవ్వులిస్తాం



'రెండున్నర గంటలపాటు హాయిగా నవ్వించే ఎంటైర్టైనర్ ఇది. శ్రీనువైట్ల కామెడీని, వైవీఎస్ చౌదరి సాంగ్స్ ట్కస్టైల్‌ని ఇన్స్పిరేషన్‌గా తీసుకొని ఈ మూవీ చేశాను. నిర్మాత రామ్‌కుమార్ సహకారం వల్లే సినిమా ఇంత బాగా వచ్చింది. మీ టికెట్ ధరకు సరిపడా నవ్వులు అందిస్తాం.' అని దర్శకుడు సాయికిశోర్ మచ్చా అన్నారు. ఆయన దర్శకత్వంలో రూపొందిన లవ్ ఫ్యామిలీ ఎంటైర్టైనర్ 'ధూం ధాం'. చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ జంటగా నటించారు. ఎం.ఎస్.రామ్‌కుమార్ నిర్మాత. ఈ నెల 8న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో దర్శకుడు మాట్లాడారు. అతిథులుగా విచ్చేసిన దర్శకులు శ్రీనువైట్ల, వైవీఎస్ చౌదరి, సాయిరాజేశ్, నిర్మాతలు దామోదరప్రసాద్, బెక్కెం వేణుగోపాల్ చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. బ్యూటిఫుల్ విజువల్స్, మంచి పాటలు ఉన్న సినిమా ఇదని, తన కుమారుడు చేతన్‌కి ఈ సినిమా మంచి బ్రేక్ అవుతుందని, సాయికిశోర్ మచ్చా దర్శకత్వం, గోపీసుందర్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్రధాన బలాలని నిర్మాత రామ్‌కుమార్ చెప్పారు. ఇంకా హీరోహీరోయిన్లు చేతన్‌కృష్ణ, హెబ్బా పటేల్‌లతోపాటు, నటులు సాయికుమార్, బెనర్జీ, గోపరాజు రమణ, నవీన్, ప్రవీణ్, గిరిధర్, గీత రచయిత రామజోగయ్యశాస్త్రి కూడా మాట్లాడారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.